ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శనివారం 7 నవంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 142 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

చీరాల మున్సిపల్ ఎన్నికల్లో

ఖాతా తెరిచిన కాంగ్రెస్

ఏకంగా 10 వార్డుల్లో విజయం

2





యెమెన్‌లో

వైమానిక దాడి

20 మంది మృతి

2

గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్

గ్లోబల్ కంపెనీల కార్యకలాపాల విస్తరణకు పూర్తి సహకారం

జీసీసీలను గ్లోబల్ టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం

పికో టెక్నాలజీ ఇండియా కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు

2



గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. అంతర్జాతీయ కంపెనీలు తమ కీలక కార్యకలాపాలు, పరిశోధన, ఉత్పత్తుల అభివృద్ధికి హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకునేలా అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు.

హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

ఆర్థిక స్వావలంబన దిశగా పంచాయతీలు

రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ అమలుకు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

గ్రామాల అభివృద్ధి పనులకు నిధుల వినియోగంలో వేగం

పల్లెల ఆర్థిక స్వావలంబనకు కీలక ముందడుగన్న మంత్రి సీతక్క

2



గ్రామపంచాయతీల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీలు తమ సొంత వనరుల ద్వారా సమకూర్చుకునే ఆదాయం ఇకపై నేరుగా వాటి ఖాతాల్లోనే జమ కానుంది. ఈ మేరకు తెలంగాణ పంచాయతీరాజ్ (నాలుగో సవరణ) చట్టం–2026 అమలుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 9 నుంచి ఈ చట్ట సవరణ అమల్లోకి వస్తుందని పేర్కొంటూ శుక్రవారం జీవో నంబర్ 43ను విడుదల చేసింది.

-హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

కొడంగల్‌కు మహర్దశ

రూ.9,100 కోట్ల అభివృద్ధి పనులు!

నేటి నుంచి మూడు రోజుల పాటు రేవంత్‌రెడ్డి పర్యటన

మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం

రైతులు, పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాలతో ముఖాముఖి

రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు–2కు శంకుస్థాపన

పలు విద్యా, వైద్య, పోలీస్ భవనాలు ప్రారంభం

2



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నుంచి మూడు రోజుల పాటు తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రూ.9,100 కోట్ల భారీ అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

-హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు రైతులు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పర్యటనలో మొదటి రోజైన శనివారం ఉదయం 11 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట లోని యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం, మధ్యాహ్నం 3 గంటలకు హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులను పరిశీలిస్తారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో కొడంగల్ నివాసానికి చేరుకుని అక్కడే రాత్రి బస చేస్తారు.

మైనార్టీల అభ్యున్నతికి

ప్రజా ప్రభుత్వం పెద్దపీట

పాత బస్తీ అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు

విద్య, సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం

హజ్‌హౌస్ పక్కన అసంపూర్తి భవన నిర్మాణానికి రూ.25 కోట్లు

మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యా అవకాశాలు మరింత విస్తృతం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

2



మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారి సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.

-హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

పుష్కరాల పనుల్లో అలసత్వం వద్దు

అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలు

ధర్మపురిలో రూ.226 కోట్లతో మాస్టర్ ప్లాన్... అధికారులకు మంత్రి అడ్లూరి ఆదేశాలు



తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలు–2027 ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పుష్కరాల సందర్భంగా పుణ్యక్షేత్రాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాశ్వత, తాత్కాలిక అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువులోగా ప్రతి పని పూర్తి కావాలని తేల్చిచెప్పారు.

-హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

2

ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు..

రేవంత్ వృష్టి

కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు

పరిస్థితిని 'రేవంత్ వృష్టి'గా అభివర్ణన

దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ

కల్వకుర్తి మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని విమర్శ

పంటల బీమా అమలు చేయలేదని కాంగ్రెస్‌పై ధ్వజం

2



రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ''ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి'' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా.. పంపులు నడిపి పొలాలకు నీటిని అందించలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు.

-హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)



రేషన్ కార్డుదారులకు

రూ.5 లక్షల ఉచిత బీమా

నవంబర్ 20 నుంచి దరఖాస్తులు షురూ

2

ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు శుభవార్త వినిపించింది. దీపావళి పండుగ వేళ రేవంత్ సర్కార్ అదిరిపోయే గిఫ్ట్ అందించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని రేషన్‌కార్డుదారులకు రూ. 5 లక్షల ఉచిత బీమా కల్పించాలని సంకల్పించింది. ఈ క్రమంలోనే ఈ నెల 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది.

-హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

క్షేత్రస్థాయిలో రైతులకు అండ

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన

నీట మునిగిన పాలాల్లో నడుస్తూ, పంట నష్టాన్ని స్వయంగా అంచనా

తుఫాను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



సచివాలయంలో సమీక్షలు, టెలికాన్ఫరెన్సులకే పరిమితం కాకుండా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా పొలం గట్లపైకి, పంట బోదెల మీదకు వెళ్లి తుపాను సృష్టించిన బీభత్సాన్ని స్వయంగా పరిశీలించారు. రైతు కష్టం తెలిసిన నాయకుడిగా, అన్నదాతల కన్నీళ్లు తుడిచేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. భారీ వర్షాలకు నీట మునిగి కళ్లెదుటే పంట నాశనమవుతుంటే గుండెలు బాదుకుంటున్న కర్షకులకు అండగా నిలిచారు.

అమరావతి, నవంబర్ 6 (సింగిడి)

2

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులకు

స్టైపెండ్ పెంపు



2

సివిల్ సర్వీస్ కోచింగ్ విద్యార్థులకు నెల స్టైపెండ్‌ను రూ. 5 వేల నుంచి రూ. 7 వేలకు

ఫౌండేషన్ కోర్సు విద్యార్థులకు రూ. 1000 నుంచి రూ. 1500కు స్టైపెండ్ పెంపు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఆంక్షలతోనే కాలుష్య నియంత్రణ

సాధ్యం కాదు!

దీపావళి వేడుకలతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలి: సుప్రీంకోర్టు

ఢిల్లీ కాలుష్యానికి వాహనాల ఉద్గారాలే ప్రధాన కారణం

పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చర్యలు

పంట వ్యర్థాల దహనంపై రైతులకు అవగాహన కల్పించాలి

2



యెమెన్‌లో వైమానిక దాడి

న్యూఢిల్లీ, నవంబర్ 6 (సింగిడి)

యెమెన్‌లోని ఓ రద్దీ మార్కెట్‌పై జరిగిన వైమానిక దాడిలో 20 మంది మృతి చెందారు. అనేక మందికి గాయాలయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని హూతీ తిరుగుబాటు వర్గం పేర్కొంది. ఈ దాడికి సౌదీ అరేబియా కారణమని ఆరోపించింది. తైజ్ ప్రావిన్సులో ఈ ఘటన జరిగిందని, అనేక మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా ధ్రువీకరించింది.

ట్రంప్ బెదిరింపులు.. ఇరాన్ కొత్త ప్రతిపాదనలు

హల్ అదారా మార్కెట్‌పై మూడు వైమానిక దాడులు జరిగాయని, అనేక మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారని హూతీ సైనిక అధికార ప్రతినిధులు వెల్లడించారు. కామిస్ ముషాయిత్ వైమానిక స్థావరం నుంచి యుద్ధ విమానాలు టేకాఫ్ అయ్యాయని, తైజ్ ప్రావిన్సు మీదుగా వెళ్లాయని అన్నారు. మరోవైపు, తైజ్ ప్రావిన్సు అధికారులు మాత్రం వీటిని తోసిపుచ్చారు. ఇది హూతీల చర్యేనని.. ఇక్కడ ఎలాంటి వైమానిక దాడులు జరగలేదని పేర్కొన్నారు. హూతీ తిరుగుబాటుదారులే క్షిపణులతో విచక్షణారహితంగా దాడులు జరుపుతున్నారని స్థానిక ప్రభుత్వ మీడియా కార్యాలయం పేర్కొంది.

చీరాల మున్సిపల్ ఎన్నికల్లో
ఖాతా తెరిచిన కాంగ్రెస్

చీరాల, నవంబర్ 6 (సింగిడి)

ఆంధ్రప్రదేశ్ పురపాలక ఎన్నికల ఫలితాల్లో బాపట్ల జిల్లా చీరాల మున్సిపాలిటీ ఫలితాలు ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అధికార టీడీపీ కూటమి హవా కొనసాగినప్పటికీ, చీరాలలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ ఏకంగా 10 వార్డులను కైవసం చేసుకుని దశాబ్ద కాలం తర్వాత తన ఉనికిని చాటుకుంది. వాస్తవానికి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 3న జరిగింది. అయితే మురసు తుపాను ప్రభావంతో చీరాలలో కౌంటింగ్ నవంబరు 6కి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో, నేటి ఓట్ల లెక్కింపులో ఆశ్చర్యకర ఫలితాలు వెలువడ్డాయి. చీరాలలో కాంగ్రెస్ ఈ స్థాయిలో విజయం సాధించడం వెనుక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌లో చేరిన ఆమంచి కృష్ణమోహన్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా, విజయకేతనం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 1, 21, 25, 33వ వార్డులతో పాటు మరో 6 వార్డులలో విజయం సాధించారు. ముఖ్యంగా 25వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్రావు.. బీజేపీ, వైసీపీ అభ్యర్థులను వెనక్కి నెట్టడం గమనార్హం. రాష్ట్రంలో ఉనికి కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) హర్షం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా వేదికగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపింది. "ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజాసేవలో ముందుండి, వార్డుల అభివృద్ధికి కృషి చేయాలి" అని ఆకాంక్షించింది. పూర్తిస్థాయి ఫలితాలు ఇంకా వెలువడాల్సి ఉన్నప్పటికీ, చీరాలలో కాంగ్రెస్ ప్రదర్శన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఆర్థిక స్వావలంబన దిశగా పంచాయతీలు

అభివృద్ధికి ఇక ఆటంకాలు ఉండవు

గతంలో గ్రామపంచాయతీలు తమ సొంత వనరుల ద్వారా సమకూర్చుకున్న ఆదాయం ట్రెజరీలో జమ కావడంతో నిధుల వినియోగంలో జాప్యం జరిగేది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రహదారులు తదితర అత్యవసర అవసరాల కోసం నిధులు అందుబాటులోకి రావడానికి ఎదురుచూడాల్సి వచ్చేది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రభుత్వం చట్ట సవరణ చేపట్టింది. తాజా నిర్ణయంతో గ్రామపంచాయతీలు సమకూర్చుకునే సొంత ఆదాయం నేరుగా వాటి బ్యాంకు ఖాతాల్లోనే జమ కానుంది. దీంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను వేగంగా ఖర్చు చేసే వెసులుబాటు కలగనుంది. గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన మరింత వేగవంతం కానుంది.

పల్లెల ఆర్థిక స్వావలంబనకు బాటలు

మంత్రి సీతక్క చొరవతో గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా ప్రభుత్వం ఈ చట్ట సవరణ తీసుకొచ్చింది. తాజాగా అమలుకు ఉత్తర్వులు వెలువడటంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పల్లెల ఆర్థిక స్వావలంబనకు ఇది కీలక ముందడుగు అని పేర్కొన్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా స్థానిక సంస్థలే నిధుల వినియోగంపై నిర్ణయాలు తీసుకునే అవకాశం కలగడంతో గ్రామీణాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు..
రేవంత్ వృష్టి

సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు. మరోవైపు చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు నీటిని తరలించుకుపోయారని పేర్కొన్నారు. గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో పంటల బీమాపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు.. అధికారంలోకి వచ్చాక దాన్ని అమలు చేయడం మరిచిపోయారని విమర్శించారు. పంటల బీమా అమల్లో ఉంటే రైతులకు కొంతైనా నష్టపరిహారం అందేదని అన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో కరవు సాయం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున రైతులకు అందిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇంతటి తీవ్రమైన పరిస్థితి ఉన్నా కనీసం క్యాబినెట్ సమావేశంలోనూ దీనిపై చర్చించకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు.

బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులకు స్టైపెండ్ పెంపు

హైదరాబాద్, నవంబర్ 6 (సింగిడి)

తెలంగాణలోని చదువుకున్న నిరుద్యోగ యువతను మరింత ప్రోత్సహించే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 బీసీ స్టడీ సర్కిల్‌లలో పోటీ పరీక్షలకు కోచింగ్‌ను తీసుకుంటున్న విద్యార్థులకు అందించే స్టైపెండ్ మొత్తాన్ని పెంచామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ సర్వీసెస్ ఉచిత కోచింగ్‌కు ఎంపికైన యువతీ యువకుల నెలవారీ స్టైపెండ్‌ను ప్రస్తుతం ఉన్న రూ. 5 వేల నుంచి రూ. 7 వేలకు పెంచామని, బుక్ ఫండ్ పేరిట ప్రతియేటా ఒకసారి ఇస్తున్న మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేల పెంచామని, ఇక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ వన్, టు, త్రీ, ఫోర్, బ్యాంకింగ్ సర్వీస్, రైల్వే రిక్రూట్‌మెంట్, స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలకు ఉద్దేశించిన ఫౌండేషన్ కోర్సులో కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఇప్పటివరకూ ఇస్తున్న స్టైపెండ్ నెలకు రూ. 1000 నుంచి రూ. 1500లకు పెంచామని, ఈ నవంబర్ నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు.

గ్లోబల్ వాల్యూ క్రియేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్

గ్లోబల్ కంపెనీల కార్యకలాపాల విస్తరణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. హైటెక్ సిటీలో న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పికో టెక్నాలజీ ఇండియా కార్యాలయాన్ని శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు.



వంద జీసీసీల ఏర్పాటు లక్ష్యం..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రారంభంలో పికో సంస్థ ప్రతినిధులతో హైదరాబాద్‌లో పెట్టుబడులు, సంస్థ విస్తరణపై జరిపిన చర్చలు కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందన్నారు. ఏడాది వ్యవధిలో నగరంలో 100 కొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. జీసీసీలను కేవలం సంప్రదాయ సేవలకే పరిమితం చేయకుండా.. గ్లోబల్ టెక్నాలజీ అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లోనూ అవి కీలక పాత్ర పోషించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

యువతకు అంతర్జాతీయ అవకాశాలు

హైదరాబాద్‌లో పికో టెక్నాలజీ కార్యకలాపాల విస్తరణతో స్థానిక యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

ముప్పైకి పైగా దేశాల్లో పికో సేవలు

పికో టెక్నాలజీ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్థలకు టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాఫ్ట్‌వేర్, డేటా, అనలిటిక్స్ సేవలు అందిస్తోంది. 30కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ.. 350కి పైగా సంస్థలకు సేవలందిస్తోంది. కార్యక్రమంలో పికో టెక్నాలజీ వ్యవస్థాపకుడు, సీఈఓ జారోడ్ యూస్టర్, సీఐఓ సీతారాం గొర్రె, చీఫ్ పీపుల్ ఆఫీసర్ మాట్ నార్మన్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

గత అసెంబ్లీ సమావేశంలో మైనార్టీల అభ్యున్నతి గురించి సమీక్ష నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలో భాగంగా శుక్రవారం ప్రజాభవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మైనార్టీల విద్యాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్యాసంస్థల నిర్మాణాలు, స్టడీ సర్కిళ్ల ఏర్పాటు, ఓల్డ్ సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. మైనార్టీలకు విద్యా అవకాశాలను మరింత విస్తృతం చేసేందుకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం, ఆంక్షలు ఉండబోవని భరోసా ఇచ్చారు.

మైనార్టీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్

నాంపల్లిలోని హజ్‌హౌస్ పక్కన కొన్నేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వివిధ రహదారుల విస్తరణ పనుల కోసం వినియోగించిన వక్ఫ్ భూములకు సంబంధించి జీహెచ్ఎంసీ నుంచి వక్ఫ్ బోర్డుకు రావాల్సిన నిధుల్లో రూ.25 కోట్లను ఈ భవన నిర్మాణం కోసం కేటాయించాలని ఆదేశించారు. నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ భవనంలో మైనార్టీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్‌తో పాటు మైనార్టీ సంక్షేమ శాఖకు చెందిన వివిధ కార్యాలయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం ఉండదు

విద్యాసంస్థల భవన నిర్మాణాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం ఉండదని స్పష్టం చేశారు. మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, ఇతర విద్యాసంస్థలకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మొఘల్‌పురా, బండ్లగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన రెండు స్టడీ సర్కిళ్లకు సంబంధించి ఉన్న అడ్డంకులను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ రెండు ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్ల నిర్వహణకు అవసరమైన భవనాలను అందించేందుకు అక్బరుద్దీన్ ఒవైసీ సంసిద్ధత వ్యక్తం చేయగా, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారికంగా సమర్పించాలని కోరారు.

ఓవర్సీస్ జాబితాలో ఈజిప్ట్, సౌదీ అరేబియా

మైనార్టీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం పరిధిని విస్తరిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం ఈ పథకం కింద ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే

పుష్కరాల పనుల్లో అలసత్వం వద్దు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో జగిత్యాల జిల్లా ధర్మపురితో పాటు ఇతర ప్రాంతాల్లో చేపడుతున్న పుష్కరాల అభివృద్ధి పనులపై మంత్రి శుక్రవారం విస్తృత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ డైరెక్టర్, కమిషనర్ ఎం. హనుమంతరావు, జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో పాటు ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ధర్మపురి క్షేత్రానికి భారీ కేటాయింపులు

గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.1,000 కోట్ల నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి ప్రాంతానికే సుమారు రూ.226 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేశారు. భక్తుల రద్దీని తట్టుకునేలా ఇక్కడ సుమారు 470 మీటర్ల మేర సరికొత్త స్నాన ఘాట్లను నిర్మించనున్నారు. రోడ్ల విస్తరణ, భారీ వాహనాల పార్కింగ్ స్థలాలు, లైటింగ్, డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరించనున్నారు.

శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి

ఇరిగేషన్, రోడ్లు-భవనాలు (ఆర్‌అండ్‌బీ), పంచాయతీరాజ్, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఒక శాఖ తవ్వకాలు లేదా పనుల వల్ల మరో శాఖకు అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. ప్రతి విభాగానికి సంబంధించి పనుల పురోగతి, అంచనా వ్యయం, పూర్తి చేసే డెడ్‌లైన్లతో కూడిన కార్యాచరణ నివేదికను రూపొందించాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.

భక్తుల భద్రత, పారిశుద్ధ్యానికే తొలి ప్రాధాన్యం

మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సురక్షితంగా పుణ్యస్నానాలు ఆచరించేలా ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, బట్టలు మార్చుకునే గదులు, అత్యవసర వైద్య శిబిరాలు, నిరంతర అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. గోదావరి నది కలుషితం కాకుండా పటిష్టమైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగంతో కలిసి పార్కింగ్ ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్దేశించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి కూడా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కడా చిన్న లోపం కూడా లేకుండా పనులను వేగవంతం చేయాలని మంత్రి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

క్షేత్రస్థాయిలో రైతులకు అండ

సచివాలయంలో సమీక్షలు, టెలికాన్ఫరెన్సులకే పరిమితం కాకుండా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా పొలం గట్లపైకి, పంట బోదెల మీదకు వెళ్లి తుపాను సృష్టించిన బీభత్సాన్ని స్వయంగా పరిశీలించారు. రైతు కష్టం తెలిసిన నాయకుడిగా, అన్నదాతల కన్నీళ్లు తుడిచేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. భారీ వర్షాలకు నీట మునిగి కళ్లెదుటే పంట నాశనమవుతుంటే గుండెలు బాదుకుంటున్న కర్షకులకు అండగా నిలిచారు. ధ్వంసమైన రహదారుల్లో, బురదమయమైన పొలాల్లో నడుస్తూ, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.
తుపాను హెచ్చరికలు జారీ అయిన అక్టోబరు 27వ తేదీ నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తమయ్యారు. 'అర్నబ్', 'మురసు' తుపానుల సమయంలో రాత్రిళ్లు కూడా మేల్కొని కలెక్టర్లు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సులు నిర్వహించారు. వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ముంపునకు గురయ్యే ప్రాంతాలు, ప్రజల తరలింపు, సహాయక చర్యల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించారు. రాష్ట్ర యంత్రాంగాన్ని సమన్వయం చేయడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి అవసరమైన సహాయం కోసం కృషి చేశారు. ఒకవైపు ఉన్న తాధికారులతో సమీక్షలు, మరోవైపు క్షేత్రస్థాయి పర్యటనలతో విపత్తు నిర్వహణలో తనదైన మార్క్ చూపించారు. ఆయన ముందుచూపు, సత్వర స్పందన వల్ల పెను నష్టాన్ని నివారించడంలో యంత్రాంగం సఫలమైంది.

క్షేత్రస్థాయిలో పర్యటనలతో వాస్తవాల పరిశీలన

అధికారులు ఇచ్చే నివేదికలతో సరిపెట్టకుండా, వాస్తవ నష్టాన్ని కళ్లారా చూసేందుకు చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇటీవలి 'అర్నబ్' తుపాను సమయంలో కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన నుంచి పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం వరకు దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. తాజాగా 'మురసు' తుపాను కారణంగా అతలాకుతలమైన బాపట్ల జిల్లాలోని జిల్లెళ్లమూడి, గుంటూరు జిల్లాలోని రేటూరు గ్రామాల్లో పర్యటించారు. నీట మునిగిన వరి పొలాల్లోకి వెళ్లి, పంట బోదెల వద్ద నిలబడి నష్టాన్ని అంచనా వేశారు. బురదలో, పొలం గట్లపై తిరిగి పంటలు దెబ్బతిన్న వైనాన్ని కళ్లారా చూశారు. పర్యటనలో భాగంగా, రైతుల వద్దకే నేరుగా వెళ్లి వారి ఆవేదనను ఓపికగా విన్నారు. ఎన్ని ఎకరాల్లో పంట నష్టపోయారు, ఎంత పెట్టుబడి పెట్టారు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం ఆశిస్తున్నారనే వివరాలను వారినే అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పండించిన పంట కళ్ల ముందే నీటిపాలైన రైతుల బాధను చూసి చలించిన ఆయన, అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి విపత్తుల వల్ల రైతులు కుంగిపోకుండా, తిరిగి ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అక్కడిక



కొడంగల్‌కు మహర్దశ

రెండో రోజు నవంబర్ 8వ తేదీ ఉదయం 9:30 నుంచి 10:20 గంటల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమయ్యే సీఎం, ఆ తర్వాత పలు అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. ఉదయం 10:30 గంటలకు ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. అదేవిధంగా హకీంపేటలో నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తారు. అలాగే బొంరాస్‌పేటలో జూనియర్ కళాశాల, కొడంగల్, దుద్యాల, హకీంపేట ప్రాంతాలలో నూతన పోలీస్ స్టేషన్లు, దుద్యాలలో రూ.12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని జాతికి అంకితం చేస్తారు. మధ్యాహ్నం కోస్గి మండలం నాచారంలో రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు–2కు శంకుస్థాపన చేసి, కోస్గిలో సైన్స్ మ్యూజియం, దౌల్తాబాద్‌లో పీహెచ్‌సీ, జూనియర్ కళాశాలను ప్రారంభించి రాత్రికి కొడంగల్‌లో బస చేస్తారు. పర్యటనలో చివరి రోజైన నవంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు హకీంపేటలో నిర్వహించనున్న భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ పర్యటన ద్వారా కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి వేగం మరింత పుంజుకోనుంది.

రేషన్ కార్డుదారులకు
రూ.5 లక్షల ఉచిత బీమా

ఈ పథకం అమల్లోకి వస్తే కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబసభ్యులకు రూ.5 లక్షల బీమా సొమ్మును ప్రభుత్వం అందించనుంది. ఏ కారణంతో మరణించినా ఈ బీమా సొమ్ము అందుతుంది. ఇందుకోసం ఇన్సూరెన్స్ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రేషన్ కార్డు ఉన్నవారు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించనక్కర్లేదు. ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీలకు బీమా చెల్లిస్తుంది.

నవంబర్ 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఇందిరమ్మ బీమా పథకం కోసం నవంబర్ 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికి వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తాయి. ఎమ్మార్వోలు, గ్రామ పంచాయతీలు కార్యదర్శులు వీటిని సేకరించి అర్హులైనవారికి గుర్తించి ఈ పథకంలో లబ్దిదారులుగా చేర్చుతారు.

ఆంక్షలతోనే కాలుష్య నియంత్రణ సాధ్యం కాదు!

న్యూఢిల్లీ, నవంబర్ 6 (సింగిడి)

దీపావళి వేడుకలతో పాటు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. కేవలం ఆంక్షలు విధించడం వల్లే కాలుష్య సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పండుగల సమయంలో పాటించే ఆచారాలు, పద్ధతులను కూడా పరిశీలించాలని సూచించింది. దిల్లీ వాయు కాలుష్యంపై సుమోటోగా విచారణ జరుపుతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. కాలుష్య సంక్షోభానికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను నిందించవద్దని హెచ్చరించింది.
దిల్లీ– ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలే ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. దిల్లీని గాజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి



ప్రాంతాలతో కలిపే రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోందని ధర్మాసనం ప్రస్తావించింది. రోడ్లపై తిరుగుతున్న వాహనాల రకాలను పరిశీలిస్తే కాలుష్యానికి ప్రధాన కారణం అర్థమవుతుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. "మనం మాట్లాడుతూనే ఉంటాం. కొన్నిసార్లు ప్రకటనలు, సూచనలు చేస్తుంటాం. కానీ అసలు విషయం ఏమిటంటే ఏక్యూఐ ఇప్పటికే 400కి చేరువలో ఉంది" అని ఆయన అన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

పేదల జీవనోపాధిని పరిగణనలోకి తీసుకోవాలి

కాలుష్య నియంత్రణ చర్యల విషయంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రజల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. రోడ్లపై ఆధారపడి జీవనోపాధి పొందే పేద ప్రజలే కాలుష్య సమస్యతో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ముఖ్యంగా పండుగల సమయంలోనే అనేక మందికి ఉపాధి లభిస్తుందని గుర్తుచేసింది. అందువల్ల కాలుష్య నియంత్రణ పేరుతో పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

పంట వ్యర్థాల దహనంపై రైతులకు అవగాహన

పంట గడ్డిని కాల్చడం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. పొలాల్లో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడానికి బదులుగా యంత్రాలను ఉపయోగించేలా ప్రోత్సహించాలని పేర్కొంది. పంట వ్యర్థాలను కాల్చడం వెనుక ఉన్న ఆర్థిక అంశాలను రైతులకు వివరించాలని తెలిపింది. ప్రత్యామ్నాయ పద్ధతులు, వాటి ప్రయ

లింగాయిపల్లిలో విషాదం

కామారెడ్డి నవంబర్ 06 (సింగిడి)

కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి రజిత (30), ఆమె తండ్రి టేక్రియాల్ గ్రామానికి చెందిన సుంకరి పెద్ద నరసయ్య (65) ఈ ప్రమాదంలో మృతి చెందారు.వివరాల్లోకి వెళ్తే.. రజిత భర్త సోమిశెట్టి మల్లేశం రెండేళ్ల క్రితం ప్రమాదానికి గురై అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్నారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని దిష్టి తీయాలని కుటుంబ సభ్యులు భావించారు. ఈ క్రమంలో గురువారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో రజిత, ఆమె తండ్రి పెద్ద నరసయ్య కలిసి ఇంట్లో దిష్టి తీసి, దానిని పడేయడానికి సమీపంలోని కొట్టాల్‌పల్లి చెరువు వద్దకు వెళ్లారు.దిష్టి పడేసే క్రమంలో చెరువులోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో పడిపోయి మునిగిపోయారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.సమాచారం అందుకున్న దేవునిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపారు.ఒకే కుటుంబంలో ఇద్దరి మృతి.. గ్రామంలో విషాదఛాయలుభర్త ఆరోగ్యం కోసం దిష్టి తీసేందుకు వెళ్లిన భార్య, ఆమెకు తోడుగా వెళ్లిన తండ్రి ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

నవంబర్ 8న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం
జిల్లాలో 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తి.. అధికారులకు అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ఆదేశాలు

కామారెడ్డి, నవంబర్ 6:(సింగిడి)

పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల నూతన గృహాల్లో ఈ నెల 8వ తేదీన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటిని నిర్మించుకున్న పేద కుటుంబాలు తమ కొత్త ఇళ్లలో దీపాలు వెలిగించి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని తెలిపారు.కామారెడ్డి జిల్లాలో మొత్తం 16,163 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,768 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పూర్తయిన ప్రతి ఇంటిలో దీపావళి వేడుకలు నిర్వహించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంటి ముందు ఇందిరమ్మ పథకం వివరాలుప్రతి పూర్తయిన ఇందిరమ్మ ఇంటి ముందు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' గుర్తుతో పాటు లబ్ధిదారుడి పేరు, ఇంటి సంఖ్య, మంజూరు చేసిన సంవత్సరం, ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయం వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు ప్రమిదలు వెలిగించి పండుగ జరుపుకోవాలని తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌లో వేడుకలకు సంబంధించిన ఫొటో లు, కుటుంబ సభ్యులతో దిగిన చిత్రాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డు పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ముందు, నిర్మాణం పూర్తయిన తర్వాత తీసిన ఫొటోలతో ప్రదర్శన ఫలకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్లకు ప్రజాప్రతినిధులు, అధికారులుప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే సమయంలో హ్యాష్‌ట్యాగ్‌లను ఉపయోగించాలని తెలిపారు.సొంతింటి కల నెరవేరిన పేద కుటుంబాల్లో పండుగ ఆనందాన్ని మరింత పెంచేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ ఉత్సాహంగా పాల్గొనాలని అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కోరారు.



పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి
నవంబర్ 06 (సింగిడి):

వేములవాడ పోలీస్ స్టేషన్లో నమోదైన మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన ముద్రకోల చరణ్ అను అతడు సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒక మైనర్ అమ్మాయి తో పరిచయం పెంచుకొని లైంగిక వేధించినాడు. బాలిక తల్లి పిర్యాదు మేరకు ముద్రకోల చరణ్ మీద వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.దర్యాప్తు అనంతరం డీఎస్పీ నాగేంద్రచారి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేసినాడు.కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్ ,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదించగా, ఆధారాలు, సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన చరణ్ కు 20 సంవత్సరాలు జైలు శిక్ష, 1000/– జరిమానతో పాటుగా మైనర్ బాలికకు 30,000/– రూపాయల పరిహారం చెల్లించాలని తీర్పు వెల్లడించారు.మహిళలు,బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన డిఎస్పీ నాగేంద్ర చారి, సిఐ వీరప్రసాద్, ఎస్.ఐ శ్రావణ్ యాదవ్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఝాన్సి, కోర్టు కానిస్టేబుల్ , మహేందర్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్స్ నవీన్, వెన్నెల, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అనారోగ్యంతో శ్మశానానికి... ఎమ్మెల్యే 'ఆది' ఆదేశాలతో ఐసీయూలో చికిత్స!



నిరుపేదలకు అండగా ఆది శ్రీనివాస్ శ్మశాన వాటికలో ఉన్న బాధితుడికి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యంమున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు , పూర్తి సహకారం అందిస్తామని భరోసాకుమారుడి ప్రాణాల కోసం తల్లి తాపత్రయం.. తక్షణమే స్పందించి అండగా నిలిచిన మున్సిపల్ యంత్రాంగం

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 06: (సింగిడి)

వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ, శ్మశానవాటికలో ఆశ్రయం పొందిన దయనీయ ఘటనపై శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత గత ఐదేళ్లుగా వేములవాడలో నివాసం ఉంటోంది.తన కుమారుడు తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో తీవ్ర ఆవేదనతో కుమారుడితో కలిసి శ్మశానవాటికలో తలదాచుకుంది. ఈ హృదయవిదారక పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలని మున్సిపల్ పాలకవర్గానికి అధికారుల ను ఆదేశించారు. ఆయన సూచనల మేరకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి పేషంట్ మరిపల్లి రాకేష్ ను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో మరిపల్లి రాకేష్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడని తెలిపారు. ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా, ఉంటున్న అద్దె ఇల్లు ఖాళీ చేయించడంతో,ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని బయటకు తీసుకురావాల్సిన అత్యంత దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కాపాడుకోవడానికి ఆ తల్లి అమృత పడుతున్న ఆవేదనను గమనించి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమస్యను తెలియజేయగానే ఎమ్మెల్యే తక్షణమే స్పందించారని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాకేష్‌ను వెంటనే సిరిసిల్ల లోని ఏరియా ఆసుపత్రికి తరలించి, తగిన చికిత్స అందించడం కోసం వైద్యులతో మాట్లాడి ఐసీయూలో చేర్పించడం జరిగిందని ఎమ్మెల్యే సూచనలతో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు తక్షణమే స్పందించి రోగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఐసీయూలో మెరుగైన వైద్య చికిత్సను కూడా ప్రారంభించారని వారన్నారు.వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండా రాజశేఖర్, నాయకులు మూడపెల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం తరఫున బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని, బాధితుల కుటుంబానికి నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన

పెద్దంపేట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్..

గోదావరిఖని నవంబర్ 06 (సింగిడి):

పెద్దంపేట గ్రామ అభివృద్ధికి సరికొత్త ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని రచ్చగుట్ట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని సమగ్రంగా వినియోగిస్తూ రైతులు, యువతతో పాటు ప్రజలందరికీ ప్రయోజనం చేకూరేలా భారీ అభివృద్ధి కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా రచ్చగుట్ట ప్రాంతంలో మోడల్ ధాన్యం కొనుగోలు కేంద్రం, యువత కోసం క్రీడా మైదానం ఏర్పాటు చేయడంతో పాటు 40 అడుగుల బైపాస్ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు రచ్చగుట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభమయ్యే ప్రాంతం నుంచి రచ్చగుట్ట మీదుగా రామగుండం వరకు 40 అడుగుల రహదారి నిర్మాణానికి సంబంధించి సర్వే నిర్వహించారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులకు అవసరమైన భౌగోళిక పరిస్థితులు, స్థల వివరాలను పరిశీలించారు.రచ్చగుట్ట మట్టిపై అపోహలొద్దు.. అభివృద్ధే లక్ష్యం!రచ్చగుట్టకు సంబంధించిన మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రసక్తే లేదని, ప్రభుత్వ భూమిని గ్రామ ప్రయోజనాల కోసమే వినియోగిస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా, పట్టా భూముల యజమానులకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యమని తెలిపారు. కొందరు చేస్తున్న ఆరోపణలు, ప్రచారాలను నమ్మి ప్రజలు అపోహలకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు.రైల్వే ఓవర్ బ్రిడ్జి నుంచి రామగుండం వరకు ప్రతిపాదించిన 40 అడుగుల బైపాస్ రహదారి నిర్మాణం కార్యరూపం దాలిస్తే పెద్దంపేట గ్రామానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్తులో అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకోనున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఒకే ప్రాంతంలో రైతులకు ధాన్యం కొనుగోలు సౌకర్యం, యువతకు క్రీడా వేదిక కల్పించడం వినూత్న ఆలోచనగా అభివర్ణించారు.గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవపెద్దంపేట గ్రామంలోని అంతర్గత రహదారులతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని డీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్ గౌడ్ తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో తహసీల్దార్ పడాల ప్రసాద్, ఏఈ రిషికేశ్, ఆర్ఐ రమేష్, జీపీడీఓ శంకర్, సర్వేయర్‌తో పాటు పెండ్యాల మహేష్, సింగం కిరణ్ గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు పైడిపల్లి వెంకటస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు పల్లె రవీందర్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పైడిపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



యాసంగి సీజన్లో పంటల మార్పిడి చేయండి

హనుమకొండ(సింగిడి):

ఎల్ ని నో వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతిలో అనేక మార్పులు జరిగాయని ఈ ప్రభావం వ్యవసాయ రంగంపై కూడా ఉందని వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జలపతిరావు అన్నారు. ఈరోజు నగరంలోని అబ్బని కుంట లో ఉన్న తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో ఆ సంఘం నాయకులు రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ప్రొఫెసర్ జలపతిరావు మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలని జనుము, మినుములు, తెల్ల నువ్వులు తదితర పంటలు పండించుకోవాలని తక్కువ కాలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఉంటాయన్నారు. రోజురోజుకు భూగర్భ జలాలు తగ్గుతాయని వరి మొక్కజొన్న పంటలు వేయడం వల్ల ఆఖరి దశలో నీరు అందక పంటలు ఎండిపోతాయని దీనిని రైతులు గుర్తించాలన్నారు. తక్కువ నీరుతో పండే పంటల ను సాగు చేయాలన్నారు. ఇదే యాసంగి సీజన్లో తమ తమ భూముల భూసార పరీక్షల చేయించుకోవాలన్నారు. తెలంగాణ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితుల్లో సరైన పంటలు పండించేందుకు ప్రభుత్వపరంగా ఉండే పథకాలను ఉపయోగించుకోవాలన్నారురైతులు పండించిన పంట దళారుల పాలు చేయకుండా రైతులే సొసైటీలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి కావాలన్నారు. నాబార్డ్ ఇలాంటి జాతీయ సంస్థల ఉపయోగించుకోవాలని సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య తెలంగాణ ఉద్యమ నాయకులు సోమ రామ్మూర్తి సేంద్రీయ వ్యవసాయ నిపుణులు షేక్ హుస్సేన్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ బుగ్గే శేఖర్ సంఘ ఉపాధ్యక్షులు హంసల్ రెడ్డి ఆర్ దామోదర్ రెడ్డి ముగిడే పీరయ్య మోహన్ రావు చిర్ల రవీందర్ బి రవీందర్ ఎన్ విజయ్ లతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

కామారెడ్డి గాంధారి నవంబర్ 06 (సింగిడి)

గాంధారి: ప్రజా పాలనలో భాగంగా అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని గాంధారి మండల తహసీల్దార్ రేణుక చవాన్ అన్నారు. శుక్రవారం గాంధారి మండలంలోని పిస్కిల్ గుట్ట తాండ గ్రామపంచాయతీలో ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ బాదవత్ రేన బాయి రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో MRO రేణుక చవాన్, అర్హులైన నిరుపేదలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాందాస్, రవీందర్, వార్డు సభ్యురాలు కోమణి, గాంధారి మండల ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దేవిసింగ్, మాజీ ఉపసర్పంచ్ సురేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు దశరథ్, రాత్య, చత్రు, అంబర్య, రాజు, హీరాలాల్, శంకర్, చింతామణి, జీవన్, కారోబార్ సురేష్, గణేష్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ డీసీపీ



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 06 (సింగిడి):

టీజీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన టీజీపీఎస్సీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును పటిష్టం చేయాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

విద్యాభివృద్ధికి రూ.1.50 కోట్ల నిధులు!
ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో 11 పాఠశాలల్లో నూతన భవనాల నిర్మాణం

కామారెడ్డి నవంబర్ 06 (సింగిడి)

గోపాల్‌పేట జెడ్పీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే.. ఘన స్వాగతం పలికిన విద్యార్థులు, ఉపాధ్యాయులుఎల్లారెడ్డి: ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో విద్యారంగంలో అభివృద్ధికి కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ నిధులతో నియోజకవర్గంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో నూతన భవనాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గోపాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నిధులు మంజూరు చేయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థులకు కూడా అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, నూతన భవనాలు నిర్మించడం ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.విద్యారంగ అభివృద్ధి సమాజ భవిష్యత్తుకు పునాది అని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. నిధుల మంజూరుతోనే అభివృద్ధి ఆగిపోకుండా నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్దీత సమయంలో పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఆశలు నింపుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమైతేనే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



33 కేవీ లైన్ మార్చాలి

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్6(సింగిడి)

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య నిర్లిప్తల కారణంగా నివాస గృహాల పై నుండి వేసిన 33 కెవి విద్యుత్తు లైన్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు షేక్ వాజిద్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు డి వెంకటేశ్వర్లు కలిసి 33 కెవి విద్యుత్తు లైనులను తక్షణమే తొలగించి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పహాడీ నగర్ బంజారాహిల్స్ విద్యానగర్ తాత నగర్ తదితర నివాస ప్రాంతాల మీదుగా 33 కెవి విద్యుత్తు లైన్ల కారణంగా ప్రజలకు ప్రాణహాని కలిగే ప్రమాదం ఉందని సేవా దళ్ నాయకుడు వివరించారు. తక్షణమే ఆయా అవార్డులలో 33 కెవి విద్యుత్తు లైన్లను పరిశీలించి తొలగించాలని లేనట్లయితే ఆయా అవార్డుల ప్రజలతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షులు నజీర్, పై నాలుగో వార్డ్ కౌన్సిలర్ సరగడ రాజ్యలక్ష్మి అమర్, కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయిని ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుమ్మిడేల్లి రమేష్, మహమ్మద్ సలీం, కుకుదేవ్ శ్రీను తదితరులు ఉన్నారు

షూటింగ్ పోటీల్లో అక్షితకు కాంస్య పతకం

జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన సదాశివనగర్ హోంగార్డు కుమార్తె

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 06 సింగిడి

సదాశివనగర్: ప్రతిభకు పేదరికం, పరిస్థితులు అడ్డుకావని నిరూపిస్తూ సదాశివనగర్‌కు చెందిన యువ షూటర్ పెరమ్ అక్షిత రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో సత్తా చాటింది. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి (హెచ్‌జీ నంబర్ 530) చిన్న కుమార్తె అక్షిత 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో పోటీపడి తన ప్రతిభను చాటిన అక్షిత, ఈ విజయంతో జాతీయస్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అక్షిత చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులు, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అక్షితను అభినందించారు.

జాతీయస్థాయి పోటీల్లోనూ

అద్భుత ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు స

ఎడిటోరియల్

Editorial

నేటి శిశువు సంరక్షణే రేపటి ఆరోగ్యకర సమాజ నిర్మాణం

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశు ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన "శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే"ను ప్రతి ఏట 07 నవంబర్‌న ప్రపంచవ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశు మరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగనిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధ్యం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశు సంరక్షణ దినం పాటించడం జరుగుతోంది.

శిశు సంరక్షణ దినం-2026:

ఈ ఏడాది శిశు సంరక్షణ దినం-2026 ఇతివృత్తంగా "శిశువుల సంరక్షణ, శారీరక పెరుగుదల, సంపూర్ణ అభివృద్ధి (ప్రొటెక్టింగ్, ప్రమోటింగ్, డెవలపింగ్ ఇన్‌ఫాంట్స్)" అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల భద్రత, క్రమ పద్ధతిలో పెంపకం, నవజాత శిశు హక్కులను కాపాడడం, అన్ని రకాలైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లితండ్రులకు సరైన అవగాహన కల్పించడం లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలి. తల్లితండ్రులు ఆదర్శ జీవన విధానాలను పాటించడం, పిల్లల నిద్రను నియంత్రించడం, సమయానుకూలంగా పాలు పట్టించడం, చిన్నారుల భౌతిక క్రియలకు లేదా ఆటలకు ఆస్కారం ఇవ్వడం, పోషకాహారం అందించడం, వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా తీసుకొని పాటించడం లాంటి టిప్స్ పాటిస్తే నేటి శిశువులు రేపటి ఆరోగ్యకర తరంగా మారతారని నమ్మాలి.

చిన్నారుల భారతం:

తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధ పడితే ఏ తల్లితండ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95 శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షల వరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమయాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశు మరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకు తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి "నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతి ఏట నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు.

శిశు ఆరోగ్యానికి పలు జాగ్రత్తలు:

తల్లి ఆరోగ్య ప్రభావం పిల్లలపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచడం, శిక్షణ పొందిన మంత్రసానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువును వెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యం చేయించడం, ముర్రుపాలను తప్పనిసరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాది వరకు తల్లిపాలతోనే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లితండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా "శిశు సంరక్షణ దినం" వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి.

శిశు సంరక్షణ దినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం, మన చిన్నారుల ఉజ్వల భవితకు అవసర పోషణనిద్దాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఆధునిక తెలుగు సాహిత్యానికి నూతన దిశ దిశా నిర్దేశం చేసిన విశాలాక్షి

ద్వివేదుల విశాలాక్షి వర్ధంతి..

తెలుగు సాహిత్యంలో ఒక ప్రతిభా వంతురాలుగా గుర్తింపు పొందిన ద్వివేదుల విశాలాక్షి రచనలు తెలుగు సాహిత్యాన్ని కొత్త దిశలో నడిపించాయి. సామాజిక అంశాలు, స్త్రీ పాత్రల స్థానం, మరియు మనస్తత్వ పరిశీలనలపై ఆధారపడిన ఈ రచనలు సమకాలీన సమస్యలను ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింప జేస్తాయి. విశాలాక్షి రచనలు కేవలం వ్యక్తుల జీవితాలను మాత్రమే కాకుండా, సమాజంలోని వివిధ సమస్యలను కూడా ప్రతిబింబిస్తాయి. ఆమె రచనలు సమాజంలోని అసమానతలు, కుల వ్యవస్థ, స్త్రీల అణచివేత వంటి అంశాలపై ప్రశ్నించేలా చేస్తాయి.



ద్వివేదుల విశాలాక్షి 1929 ఆగస్టు 15న ఆంధ్రప్రదేశ్‌లోని విజయ నగరంలో జన్మించారు. ఆమె విద్యాభ్యాసం విజయ నగరం లోనే జరిగింది. కథలు, నవలలు, వ్యాసాలు, రేడియో నాటికలు, సామాజిక అంశాలపై సాహిత్య రచనలు చేశారు.

విశాలాక్షి గారి భాషా శైలి చాలా సరళమైనది, అయినప్పటికీ అది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఆమె భావాలను చాలా సున్నితంగా, సహజంగా వ్యక్తపరుస్తారు. విశాలాక్షి గారి రచనలు సమాజంలోని వివిధ అంశాలను ప్రతిబింబించడమే కాకుండా, సమాజ సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తాయి. ఆధునిక తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపించడంలో ఆమె రచనలు ముఖ్య పాత్ర పోషించాయి. ఆమె తన రచనల్లో కథా నాయికలను సాహసవంతురాళ్ళుగా, స్వతంత్ర భావన కలిగిన వారిగా, తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు పోరాడే వారిగా సృష్టించారు.

ద్వివేదుల విశాలాక్షి సాహిత్య ప్రస్థానం తెలుగు సాహిత్యానికి కొత్త ఒరవడిని సృష్టించారు. ఆమె రచనల్లో 13 నవలలు, 3 కథా సంపుటాలు ఉన్నాయి. ఆమె కథా నాయికలు సాధారణంగా స్వతంత్రంగా ఆలోచించే, సమాజ పరిస్థితులను ఎదుర్కొనే స్త్రీలుగా ఉంటారు. ఆమె రచనల్లో కుటుంబ బంధాలు, స్త్రీ-పురుష సంబంధాలు, సామాజిక అసమానతలు వంటి అంశాలు ప్రధానంగా ప్రతిబింబిస్తాయి. సమాజంలోని వివిధ అంశాలను ఈ రచనల్లో ప్రతిబింబిస్తూ, ఆమె సమకాలీన సమస్యలను పాఠకుల ముందుకు తెచ్చారు. ఆమె రచనలు అనేక ఇతర భాషల్లోకి అనువదించబడ్డాయి, తెలుగు సాహిత్యాన్ని మరింత విస్తరింపజేశాయి. విశాలాక్షి గారి రచనలు అనేకమంది యువ రచయితలను ప్రభావితం చేశాయి. ఆమె తరువాత వచ్చిన రచయితలు ఆమె వేసిన బాటలోనే ప్రయాణిస్తూ తెలుగు సాహిత్యాన్ని మరింత సుసంపన్నం చేశారు. ఆమె రచనలు అనేక ఇతర భాషల్లోకి అనువదించబడడం తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

ఆమె ఆంధ్రప్రభ దీపావళి నవలల పోటీలో "వైకుంఠపాళి" నవలతో మొదటి బహుమతి పొందారు. గృహలక్ష్మీ, స్వర్ణకంకణం, అడవి బాపిరాజు అవార్డు, తెలుగు విశ్వ విద్యాలయం నుంచి డి.లిట్ పట్టా, రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జ్యేష్ఠ సాహితీ అవార్డు వంటి అనేక పురస్కారాలు ఆమె సాహిత్య కృషికి గుర్తింపుగా లభించాయి. 2014 నవంబరు 7న విశాఖపట్నంలో ఆమె మరణించారు.

తెలుగు సాహిత్య చరిత్రలో ద్వివేదుల రచనలు, ఆలోచనలు, సాహిత్య కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తాయి. ఆమె మరణించినప్పటికీ, ఆమె రచనలు ఆమెను పాఠకుల హృదయాలలో ఎల్లప్పుడూ జీవించి ఉంచుతున్నాయి.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

నరక బాధ నివారిణి... నరక చతుర్దశి

ఏ చతుర్దశి నాటి అభ్యంగన స్నానం వల్ల, దీపదానం వల్ల, యమ తర్పణం వల్ల మానవులు నరకబాధ లేకుండా చేసుకుంటారో దానిని "నరక చతుర్దశి" అంటారు. నరక చతుర్దశి ప్రేత చతుర్థశి అని పర్యాయనామం కలిగి, ఈనాడు నరక ముక్తి కోసం యమ ధర్మ రాజును ఉద్దేశించి దీప దానం చేయాలని ప్రత చూడామణి చెపు తున్నది. గుజరాతీయులు నరక చతుర్దశిని "కాల చౌదశ్" అంటారు సంస్కృతంలో "కాళ చతుర్దశి", నరకలోక వాసులకు పుణ్య లోక ప్రాప్తి కలిగించ చేసే ఉత్సవమని, అందుకు ఉద్దేశికమైన కార్యకలాప దిన మని, తమకు నరక లోక భయం లేకుండా చేసుకునే కార్యకలాప దినమని, నరక లోక భయం లేకుండా చేసుకునే చతుర్థశి యని ప్రాచీన గ్రంథాలు వివరి స్తున్నాయి.

"చతుర్దశ్యాంతుయే దీపాన్నరకాయ దదంతి చ, తేషాం పితృగణా సర్వే నరకాత్ స్వర్గ మాప్నురయ:. " చతుర్దశి నాడు ఎవరు నరకలోక వాసులకై దీపాలు వెలిగిస్తారో వారి పితృ దేవతలు నరకం నుండి స్వర్గం వెళతారని శాస్త్ర వచనం, చీకటి ఉండగా స్నానం చేయని వారు నరక కూపంలో పడతారని, అందుకే తెలవార కుండా ఈరోజు అభ్యంగన స్నానం చేయాలని నిర్దేశం. ప్రతీ మాసంలోనూ బహుళ చతుర్దశి మాస శివరాత్రి. ఆనాడు కాని, మరు నాడు కాని తెల్లవార కుండా అభ్యంగన స్నానం చేయకూడదనే నిషేధం హిందూ సమాజంలో ఉంది. అయితే ఆశ్వయుజ బహుళ చతుర్థశికి అమావాస్య చూడరు. పైగా ఈనాడు అభ్యంగన స్నానం విధిగా చేయాలని ప్రత చూడామణి మున్నగు గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. స్నానం చేస్తుండగా తలచుట్టూ దీపం తిప్పడం, టపాసులు కాల్చడం ముఖ్య ఆచారం. వధకు పూర్వం నరకాసు రుడు శ్రీకృష్ణుడు దైవాంశ సంభూతుడని తెలుసుకుని, పరమాత్ముని క్షమాభిక్ష కోరాడు. ఆ పరంధాముడు మన్నించాడు. క్షమా భిక్ష కారణంగానే నరకుడు తనకూ, తన మరణ దినం నాడు స్నానం చేసే వారికీ పాప విముక్తి సంపాదించు కున్నాడు, వేకువ జామునే తైలాభ్యంగన స్నానం చేసి, యమ తర్పణం చేసే వారికి యమ దర్శనం లేదని శాస్త్రం వివరిస్తున్నది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి, చతుర్దశి తిథుల మధ్య కాలంలో శ్రీకృష్ణుడు నరకా సురుడిని సంహరించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏడా ఈ దినాన పండువ జరుపుకోవడం ఆచారమైనది.



స్నాన సమయం

బహుళ చతుర్దశి నాడు చంద్రోదయం ఇరవై ఎనిమిది గడియలకు అవుతుంది. అప్పటికి ఒక గంట మాత్రమే రాత్రి మిగిలి ఉంటుంది. చంద్రుడు ఉండగానే తెల్లవారు జామున తలంటి పోసుకో వాలి, తిలవైలంలో లక్ష్మీదేవి ఉంటుందనే భావనతో చతుర్దశి నాడు నువ్వుల నూనెతో తలంటు కోవడం సంప్రదాయం.

స్నాన జలం

ఈనాడు జలమందు గంగాదేవి కళలు సమాహితమై ఉంటాయని శాస్త్ర వచనం. అభ్యంగన స్నానమునకు కావలసిన నీటిని పూర్వదిన రాత్రియందే పాత్రలందు నింపి, ఆ నీటిలోనికి జలాది దేవతను ఆహ్వానించి, సకల మహానదీ దివ్య తీర్థ సాన్నిధ్య మును కలుగ చేసి, పూజించి, ఆ నీటినే ఉదయాత్పూర్వము స్నానమాచరించాలని వివరించ బడింది.

ఇతర విధులు

స్నాన సందర్భంలో మరికొన్ని విధులు నిర్దేశితాలు. స్నానానికి ఉత్తరేణి, తుమ్మి తగిలిన చెట్ల కొమ్మలతో కలియబెట్టి, కలి పిన జలంలో విద్యుత్ ఉత్పాదనం అవుతుంది కనుక ఓషధుల సమ్మిళితమైన సదరు నీరు ఆరోగ్యకరం కనుక అలా వినియో గించాలి. నరకబాధ తప్పించేందుకు ఉత్తరేణి ఆకులను తలపై ఉంచు కుని, దక్షిణాభిముఖంగా కూర్చుని, 14 నామాలతో యమ ధర్మరాజుకు తర్పణం చేయాలి. ఈదినం తిల లతో చేసిన పిండి వంటలను తప్పక తినాలి. ప్రదోష కాలమందు దీప దానం చేయాలి. దేవాల యాలలో, మఠాలలో దీప పంక్తులుంచాలి.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

శనీశ్వర పూజతో అంతా శుభమే"

శని త్రయోదశి సందర్భంగా...

"నీలాంజన సమాభాసం! రవిపుత్రం యమాగ్రజం;
ఛాయా మార్తాండ సంభూతం! తం నమామి శనైశ్చరమ్"



భారతీయుల జ్యోతిషశాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు, కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్నగ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, రుధ, నిర్దిష్ట వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనివారానికి అధిపతి శనేశ్వరుడు. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనయే క్రమతి , అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృద్రవాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి.

సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికర మయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించ డానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది.

దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, జన్మరాశి నుండి లగ్నశని, మూడు, ఏడు, పదవ స్థానాలపై శనిదేవుని ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు.

హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమావాస్య రోజు శని జయంతి జరుపుకుంటారు. వారంలో ఒకరోజు అంటే శనివారం నాడు శనీశ్వరుడు శని గ్రహాన్ని పాలిస్తుంటాడు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. అంతే కాకుండా ఈయన శని గ్రహానికి రాజు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు.కోపదానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి.

బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముద్ద మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాలగణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసు కోలేక, పార్వతీ దేవి తనకుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని పురాణాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాస మాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టుకున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వవైభవం ప్రాప్తింప చేసాడు.

హనుమంతుడు శని దేవుడి లోని ఓంకారాన్ని నాశనం చేసినప్పుడు ఆయన శరీరంపై మచ్చలు గాయాలు అయినాయి. ఆ నొప్పి పోయి, సున్నితంగా తయారవ డానికి, హనుమంతుడు ఇచ్చిన నూనె సాయపడింది.

శని దశ దుష్ప్రభావాలతో బాధపడేవారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. నువ్వుల నూనెతో శనికి అభిషేకం చేయడం, శనిత్రయోదశి రోజున ఉపవాసం ఉండడం, రావిచెట్టుకి ప్రదక్షిణాలు చేసి ఆవనూనె తో దీపం పెట్టడం, నువ్వుల నూనెలో ముఖం చూసుకొని ఆ నూనెను దానం చేయడం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినప్పప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, నల్లని గొడుగు మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. తాంత్రిక విద్యల ప్రభావం నుంచి రక్షణ కోసం హోమం లేదా యజ్ఞాన్ని జరిపించాలి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు.

శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది.

శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అలాగే శని నాలుగవ ఇంట, ఎనిమిదవ యింట సంచరిస్తున్నప్పుడు కూడా చెడు ఫలితాలు ఇస్తాడు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయకారిగా ఉంటుంది. ఉదాహరణకు ఏ పని లేకుండా, ఖాళీగా తిరుగుతున్న వ్యక్తికి, ఉద్యోగం వస్తే, అది బద్ధకస్తుడు అయిన వ్యక్తికి మొదట కష్టంగా తోచినా, అది మంచి భవిష్యత్తును ఇస్తుంది. కాబట్టి ఆ తర్వాత ఆ కష్టం యొక్క విలువ తెలుస్తుంది. మనం పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది.

మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

శనివారానికి స్థితి కారకుడైన శ్రీమన్నారాయణుడు అధిపతి , త్రయోదశికి అధిపతి కామదేవుడు. అంటే శివుడు. అలా శివకేశవుల క్రియలకు శని అధిపతి అయ్యాడు. అందుకే శనిత్రయోదశి శనికి ఇష్టమైన రోజు. త్రయోదశి తిథి శివుడికి ఎంతో ప్రీతికరమైనది. క్షీరసాగర మదనం జరిగి అమృతం ఉద్భవించిన తరువాత, హేలా హలాన్ని దిగమింగి తన కంఠంలో దాచుకొని లోకాలను కాపాడిన శివుడికి కృతజ్ఞతలు చెప్పడానికి దేవతలందరూ ఆయన వద్దకు వెళ్ళినది ఈ త్రయోదశి తిథి నాడే అని పురాణాల ద్వారా తెలుస్తుంది.

శని త్రయోదశి ప్రదోష సమయాన శివుడికి అభిషేకం చేయడం చాల విశేషంగా లభిస్తుంది. ఈ సమయంలో శివుడికి చేసే పూజలు అత్యంత ఫలితాలనిస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

రామ కిష్టయ్య సంగనభట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
...9440595494

సీఈవో జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేయాలి

హనుమకొండ(సింగిడి):

సర్ ప్రక్రియ పేరుతో ఆకారణంగా ఓట్ల తొలగింపును చేపట్టి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే భర్తరఫ్ చేసి సర్ ప్రక్రియను రద్దు చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్, ఏఐయుకేఎస్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శులు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, చుక్క మొగిలి, కిసాన్ సంఘటన, ఏఐకేఎస్ఎస్ బాధ్యులు సుధామల్ల భాస్కర్, వల్లందాస్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) పిలుపుమేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని, సీఈవో జ్ఞానేశ్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కాశిబుగ్గ సెంటర్లో ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ చిత్రపటాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన అధికారాన్ని కోల్పోకుండా కాపాడుకునేందుకు కుట్రలు చేస్తున్నదని ఈక్రమంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తూ ఎన్నికల కమిషన్ను ఉపయోగించుకుంటున్నదని అందుకు తగిన విధంగా ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ప్రత్యేక ఓటర్ల సవరణ పేరుతో ప్రణాళికను రూపొందించి దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓటర్లను తొలగించారని అలాగే రాష్ట్రంలో సుమారు 80 లక్షల ఓటర్లను తొలగించే ప్రక్రియ జరుగుతుందని



తద్వారా మనిషి బ్రతికి ఉండగానే భారత పౌరుడిగా హత్య చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసి ప్రజాస్వామ్య వ్యవస్థను నియంతృత ప్రజాస్వామ్యంగా మార్చే ప్రయత్నం జరుగుతున్నదని అందులో భాగంగానే రాజ్యాంగ పరిరక్షణ కోసం ఓటు హక్కు రక్షణ కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించి విచక్షణారహితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మొసలి కన్నీరు కారుస్తున్న మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు తక్షణమే సీఈవో జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేసి సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే విద్యార్థులు యువకులు, రైతులు ఇతర ప్రజానీకం ఉద్యమాలను మరింత ఉధృతం చేసి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు సింగతి సాంబయ్య, జక్కుల తిరుపతి, మైదంపాని, బండి వెంకటేశ్వర్లు, ఐతం నాగేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్య సాధనలో పనితీరు మెరుగుపడాలి

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్6(సింగిడి)

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగు పడాలని, విద్య, వి బి జి ఆర్ ఎం జిపథకం, చేయూత పింఛన్ల పరిశీలన ప్రక్రియ, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శుక్రవారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్ఠంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.సమగ్ర శిక్ష అభియాన్, వి బి జి ఆర్ ఎం జి పథకాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.అన్ని పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి, అక్కడి సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు అన్ని పాఠశాలల్లో నాణ్యతతో అమలయ్యేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత

వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు సభ్యులుగా ఉండాలని తెలిపారు.జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు, బహిరంగ బావులు, తదితర తాగునీటి మౌలిక సదుపాయాలకు అవసర మైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సరఫరాలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

నాణ్యమైన పనులు చేపట్టాలి

వి బి జి ఆర్ ఎం జి పథకం అమలుపై మా ట్లాడుతూ నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5



లక్షల మంది కూలీలు పనులు పొందుతున్నారని తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. గత సంవత్సరాల్లో నవంబర్ నెలలో సగటున 25 వేల మందికి మాత్రమే పనులు కల్పించగా, ప్రస్తుతం రోజుకు దాదాపు 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.వి వి జి ఆర్ ఎం జి ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అవసరమైన కొత్త సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభించి, తగిన హ్యాష్ట్యాగ్లతో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రారంభించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమంలో భాగంగా పూర్తయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ఖాతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఇప్పటివరకు కేవలం 43 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ.100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ.50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు. సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. పీఎం శ్రీ పాఠశాలల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పనుల పురోగతిపై స్పష్టమైన నివేదిక అందించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత ఇంకుడు గుంతలు బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, పంట కుంటల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదే విధంగా భూసేకరణ ప్రక్రియలో పెండింగ్ అంశాలను పరిష్కరించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో శోభారాణి , డీఆర్డీఓ నాగిరెడ్డి , విద్యా శాఖ అధికారి బిక్షపతి , తదితరులు పాల్గొన్నారు.



భవితా కేంద్రాల పిల్లలకు విద్యతో పాటు క్రీడల్లోనూ సమాన అవకాశాలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో నవంబర్ 6 (సింగిడి)

భువనగిరి పట్టణ రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవితా కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడా దినోత్సవం పిల్లల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, ఐకృతను పెంపొందించే ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. క్రీడల్లో గెలుపోటముల కంటే పాల్గొనడం,తమ ప్రతిభను ప్రదర్శించడం ఎంతో ముఖ్యమని పిల్లలకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఇతర పిల్లలతో సమానంగా చదువుకోవడంతో పాటు క్రీడల్లో కూడా రాణించగలరని తెలిపారు.వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, సరైన శిక్షణ,ప్రోత్సాహం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.పారా ఒలింపిక్స్లో భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని తెలిపారు. భవితా కేంద్రాల పిల్లలకు కూడా క్రీడల్లో ఉన్న అవకాశాలను పరిచయం చేసి,వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు.పారా ఒలింపిక్స్లో రాణించిన క్రీడాకారుల విజయగాథలను పిల్లలకు వీడియోల ద్వారా చూపించి, వారిలో స్ఫూర్తి నింపాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.జిల్లాలోని అన్ని భవిత కేంద్రాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రత్యేక విద్యావసరాలు కలిగిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పిల్లలకు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో సమగ్ర అభివృద్ధి కల్పించేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లి దండ్రులను అభినందిస్తూ, పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. పిల్లలను క్రీడా కార్యక్రమాలకు తీసుకురావడానికి తల్లిదండ్రులు చేస్తున్న కృషి, సహకారం ఎంతో విలువైనదని అన్నారు.క్రీడా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారికి, ప్రోగ్రామ్ అధికారికి, భవిత కేంద్రాల ఇంచార్జీలకు,ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. క్రీడల్లో విజేతలైన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనలకు అర్హులని పేర్కొన్నారు.క్రీడల్లో గెలుపొందడం మాత్రమే విజయానికి ప్రమాణం కాదని, పాల్గొనడం, ప్రయత్నించడం, పట్టుదలతో ముందుకు సాగడం నిజమైన విజయమని పిల్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, సమ్మిళిత విద్య సమన్వయకర్త పెసరు లింగారెడ్డి,భువనగిరి మండల విద్యాధికారి సిహెచ్ రంగరాజన్, రాయగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ అండాలు,భవిత కేంద్రాల ఇంచార్జీలు, ప్రత్యేక విద్య క్రీడా విద్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'ఉప్పులేటి' కి అరుదైన గౌరవం

గోదావరిఖని, నవంబర్ 06 (సింగిడి):



బహుజన సాహిత్య, సామాజిక రంగాల్లో విశేష గుర్తింపు పొందుతున్న ఉప్పులేటి పవన్ కుమార్కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. బహుజన సాహిత్య అకాడమీ ప్రకటించిన ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం–2026 కు ఆయన ఎంపికయ్యారు. ఈ మేరకు అకాడమీ జాతీయ అవార్డు ఎంపిక కమిటీ అధికారికంగా ప్రకటించింది.ఈ పురస్కారానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ హైదరాబాద్లోని జాతీయ కార్యాలయంలో పవన్ కుమార్కు అందజేశారు.ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్గీల సాహిత్యం, సామాజిక చైతన్యం, ప్రజా ఉద్యమాలకు విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి ప్రతి ఏటా జాతీయ పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు తెలిపారు. రచయితలు, కవులు, ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఈ అవార్డులు అందజేస్తున్నట్లు వివరించారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో నవంబర్ 15న నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభల్లో ఉప్పులేటి పవన్ కుమార్కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరు కానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గుర్తింపు పవన్ కుమార్కు వ్యక్తిగత గౌరవమే కాకుండా బహుజన సాహిత్య, సామాజిక రంగాలకు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణతో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు టేకి రాజశేఖర్, కనుకుంట్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు ప్రెస్‌ను అనుమతించాలి

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి):

పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చించే అభివృద్ధి పనులు, తీసుకునే నిర్ణయాలు ప్రజలకు తెలిసేలా కౌన్సిల్ సమావేశాలకు ప్రెస్‌ను అనుమతించాలని 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ చైర్మన్, కమిషనర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక లేఖను విడుదల చేశారు. అసెంబ్లీలో శాసనసభ్యులు మాట్లాడే విషయాలను మీడియా లైవ్ టెలికాస్ట్ చేస్తున్న ప్రస్తుత సందర్భంలో, మున్సిపల్ కౌన్సిల్‌లో జరిగే చర్చలు, నిర్ణయాలు ప్రజలకు ఎందుకు తెలియజేయకూడదని ఆయన ప్రశ్నించారు. ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ము ఏ విధంగా ఖర్చు అవుతుందనే విషయాలు ప్రజలకు తెలిసే అవకాశం ప్రెస్ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశాలకు ప్రెస్ మిత్రులను అనుమతిస్తేనే నిజాలు ప్రజలకు తెలుస్తాయని, దీనివల్ల కౌన్సిల్ పట్ల ప్రజల్లో నమ్మకం, విశ్వాసం ఏర్పడతాయని ఆయన ఆ లేఖలో స్పష్టం చేశారు

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 06 (సింగిడి):

జిల్లాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన సంవత్సర క్యాలెండర్ 2027ను అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో వేములవాడ శాసనసభ్యులు, గౌరవ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరపున భక్తులకు అందజేసేందుకు ఒక్కో క్యాలెండర్ను రూ.100 చొప్పున అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ క్యాలెండర్లో నక్షత్రాలు, ఏకాదశి తిథులు, ఉగాది పండుగ ముహూర్తాలతో పాటు ఆలయానికి సంబంధించిన సమగ్ర సమాచారం,పూజా వివరాలు పొందుపరిచారని పేర్కొన్నారు.క్యాలెండర్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, మొదటి 21 క్యాలెండర్లను విప్ గారే స్వయంగా కొనుగోలు చేశారు.అంతకుముందు భీమేశ్వరాలయానికి చేరుకున్న ప్రభుత్వ విప్ ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక అభిషే



కాలు, పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో రమాదేవి , డిఈవో ప్రతాప నవీన్ కుమార్ శేషవస్త్రం, స్వామివారి లడ్డూ ప్రసాదాలను విప్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమాచారాన్ని జారీ చేసిన వారు ఆలయ పిఆర్ఓ పెరిక శ్రీనివాస్.



8వ తేదీన మా ఇందిరమ్మ ఇంట్లో దీవాళి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్06 (సింగిడి)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీన జిల్లాలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 8వ తేదీన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం నిర్వహణపై జిల్లాలోని ఎంపీడీవో లు, హౌసింగ్ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పూర్తయిన ఇళ్ల ముందు గోడలపై "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" అనే లోగో స్టిక్కర్ను అతికించాలని, లబ్ధిదారుల వివరాలను రాయాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి ఎదుట లబ్ధిదారుల కుటుంబ సభ్యులందరితో కలిసి దీపం వెలిగించి, 'ఇందిరమ్మ ఇళ్లు' మొబైల్ యాప్ ద్వారా ఫోటో తీసి, లబ్ధిదారులు లేదా వారి కుటుంబ సభ్యుల సోషల్ మీడియా ఖాతాల్లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా గ్రామాల. పంచాయతీ కార్యదర్శి మున్సిపాలిటీల్లో వార్డు అధికారి ద్వారా, పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల వద్ద లబ్ధిదారుల ఫోటోలను తీసి, సోషల్ మీడియా ఖాతాల్లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీల్లో ఇల్లు నిర్మించకముందు.. నిర్మించిన తర్వాత ఉన్న స్థితిని చూపేలా ఒక ఫ్లెక్సీని తయారు చేసి, అందరికీ కనిపించేలా ప్రముఖ ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తమ పరిధిలో పూర్తిగా పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను గుర్తించాలని, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, గృహ నిర్మాణ శాఖ, ఆయా శాఖల అధికారులు ఇందిరమ్మ గృహ కమిటీలతో సమన్వయం చేసుకుని, పూర్తయిన ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు.టెలీ కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఇంచార్జి హౌసింగ్ పీడీ సాజిద్ తదితరులు ఉన్నారు.

సింగరేణి చరిత్రలో ఓసిపి-3 సరికొత్త సంచలనం!

గోదావరిఖని, నవంబర్ 06 (సింగిడి):

సింగరేణి బొగ్గు గనుల చరిత్రలో ఓసిపి–3 కార్మిక బృందం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఉత్పత్తి, రవాణాలో తమ సత్తా చాటుతూ ఇప్పటివరకు కొనసాగిన 194 డంపర్ ట్రిప్పుల రికార్డును అధిగమించి ఏకంగా 203 ట్రిప్పులు సాధించి సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. నవంబర్ 3న రిలే–ఏ మూడో షిఫ్టులో ఈ అసాధారణ విజయాన్ని నమోదు చేశారు.భాస్కర్ రెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరించగా, అసిస్టెంట్ మేనేజర్ సందీప్ రావు, అండర్ మేనేజర్ చందుపట్ల మధుకర్ రెడ్డి, హెడ్ ఓవర్‌మన్ చల్లా రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ రికార్డు సాధ్యమైంది. షవల్ ఆపరేటర్ కొత్త రమేష్, డోజర్ ఆపరేటర్ గుండా సురేష్‌తో పాటు డంపర్ ఆపరేటర్లు ఆకుల రాజయ్య, చిన్నయ్య, రామచందర్, చిలుక శ్రీనివాస్, కుమ్మరి స్వామి, కొల్లూరి సతీష్, కందుల నరహరి తమ నైపుణ్యం, సమన్వయంతో కీలక పాత్ర పోషించారు.రికార్డు విజయాన్ని పురస్కరించుకుని ఓసిపి–3 మైన్ మేనేజర్ ఆవుల సంపత్ సంబంధిత



కార్మికులు, అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రిలే–ఏ అధికారులు దాసరి రాజ్ కుమార్, సాయి వెంకట్‌తో పాటు హెడ్ ఓవర్‌మెన్లు శ్రీనివాస్, విజయ్, సంపత్, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.203 డంపర్ ట్రిప్పుల రికార్డుతో ఓసిపి–3 బృందం సింగరేణి చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. కార్మికుల కష్టానికి, అధికారుల మార్గదర్శకత్వానికి, బృంద సమన్వయానికి ఈ విజయం అద్దం పడుతోంది.

మైనారిటీల విజ్ఞప్తికి మనాలి ఠాకూర్ తక్షణ

గోదావరిఖని నవంబర్ 06 (సింగిడి):

మైనారిటీ సోదరుల విజ్ఞప్తికి స్పందించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్, విలేజ్ రామగుండంలోని మజీద్ ప్రాంగణంలో రెండు గదుల నిర్మాణానికి చొరవ చూపారు.మజీద్ కమిటీ సభ్యులు రెండు గదులు నిర్మించి ఇవ్వాలని మనాలి ఠాకూర్ను కోరగా, గత శుక్రవారం ఆమె స్వయంగా మజీద్ ప్రాంగణాన్ని సందర్శించి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. మైనారిటీ సోదరుల కోరిక మేరకు గదుల నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం తాజాగా నిర్మాణ పనులకు సంబంధించి అంచనాలు రూపొందించేందుకు మేస్త్రీని పంపించారు. రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ దగ్గరుండి మేస్త్రీని మజీద్ ప్రాంగణానికి తీసుకెళ్లి రెండు గదులకు సంబంధించిన స్థలాన్ని కొలిపించారు. నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనా వేయాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచే మేస్త్రీతో మనాలి ఠాకూర్కు ఫోన్లో మాట్లాడించారు.విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి, హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టిన మనాలి ఠాకూర్కు విలేజ్ రామగుండం



మజీద్ కమిటీ సభ్యులు, మైనారిటీ సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

25 ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం

కామారెడ్డి గాంధారి నవంబర్ 06 (సింగిడి)

ఎల్లారెడ్డి: సోమ్లా నాయక్ తాండ గ్రామ ప్రజలు గత 25 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సరఫరా సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ హరిత సంతోష్ సమస్యను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని 25 కేవీఏ సామర్థ్యం కలిగిన నూతన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు.గ్రామ సర్పంచ్ హరిత సంతోష్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన కనెక్షన్ ఏర్పాటు కార్యక్రమం చేపట్టారు.కొత్త ట్రాన్



20వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

కరీంనగర్, నవంబర్ 6(సింగిడి)

నగరంలోని 20వ డివిజన్ రేకుర్తి ధర్మపురి కాలనీలో రూ.31 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ పర్వతం మల్లేశంతో కలిసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విదేశీ భాషలు.. ఉచిత ఫౌండేషన్ కోర్సులు

(ఉమ్మడి నల్గొండ బ్యూరో)నవంబర్ 6 (సింగిడి)

విదేశీ భాషలలో ఉచిత ఫౌండేషన్ కోర్సులు – జపనీస్, జర్మన్, ఫ్రెంచ్ & కొరియన్ తెలంగాణ మైనారిటీల స్టడీ సర్కిల్ , కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ (TGMSC & CCC), హైదరాబాద్ వారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన మైనారిటీ వర్గాల అభ్యర్థుల నుండి జపనీస్, జర్మన్, ఫ్రెంచ్ కొరియన్ భాషలలో ఉచిత ఫౌండేషన్ కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, పార్సీలు బౌద్ధులు వంటి మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.ఈ కోర్సులు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు మరియు విదేశాలలో ఇతర కెరీర్ అవకాశాలను పొందాలనుకునే విద్యార్థులు మరియు ఉద్యోగార్థుల కోసం ఉద్దేశించబడ్డాయి. తేదీలు:దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: 31.10.2026దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 10.11.2026 తరగతుల ప్రారంభం: 10.11.2026 తర్వాత కోర్సు వ్యవధి: 45 రోజులుఅర్హత , అవసరమైన పత్రాలు: విద్యార్హత: SSC, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు డిజిటల్ స్కానింగ్ , వెరిఫికేషన్ కోసం అన్ని ఒరిజినల్ విద్యా సర్టిఫికెట్లు , ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలి. రెండు ఇటీవలి పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు.రిజిస్ట్రేషన్ కోచింగ్ వేదిక:తెలంగాణ మైనారిటీల స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ ప్రాంగణం, MAM క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, గోషా మహల్, నాంపల్లి, హైదరాబాద్ – 500001మరిన్ని వివరాల కొరకుమైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నె. F-16, మొదటి అంతస్తు,కలెక్టర్ కార్యాలయము, రాయగిరి , భువనగిరి 9505640004 ను సంప్రదించ గలరు.

ఫ్రెషర్స్ డే వేడుకలు

సిద్దిపేట నవంబర్ 06 (సింగిడి)



శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం స్థానిక హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డా.తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం, స్థానిక నాయకత్వం పూర్తి అండగా ఉంటుందని నాలుగేళ్ల కోర్సు పూర్తయ్యేలోగా విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ వచ్చేలా ప్రత్యేక శిక్షణ అందిస్తామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రికల్, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, బయోమెడికల్ వంటి కొత్త కోర్సుల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని, శాశ్వత అధ్యాపక పోస్టులు మంజూరు అయ్యాయని త్వరలోనే వాటి నియామకాలు కూడా చేయటమే లక్ష్యంగా పెట్టుకొని, కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు, హాస్టల్ భవనాలు, క్రీడా ప్రాంగణం పనులు వేగవంతం చేస్తు, విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం త్వరలోనే రెండు కళాశాల బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పడిన దగ్గర్నుంచి మౌలిక వసతులకు కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని ఇందులో మంత్రి చొరవ అభినందనీయమని అలాగే త్వరలో శాశ్వత నియమకాలు చేపట్టి ఉత్తమ కళాశాలగా నిలిపేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుపతిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

హలో... మీ ఫోన్ దొరికింది!

సిద్దిపేట, నవంబర్ 06 (సింగిడి)



సిద్దిపేట పోలీసులు పోగొట్టుకున్న చరవాణుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి, గత నెల రోజులలో మొత్తం 56 చరవాణులను రికవరీ చేసి బాధితులకు శుక్రవారం అందజేశారు. చరవాణి పోగొట్టుకుంటే ఎవరూ ఆందోళన చెందవద్దని, సీఈఐఆర్ ద్వారా వాటిని తిరిగి పొందవచ్చని సిపి తెలిపారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రికవరీ చేసుకున్న 56 చరవాణులను (సుమారు 10 లక్షల రూపాయల విలువ గల ఫోన్లను) నేరుగా బాధితులకు అప్పగించారు. సి.పి. రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ పోయిన మొబైల్ ఫోన్లను త్వరిత గతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్‌సైట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా నేరుగా ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకుంటే, ఈ పోర్టల్ ద్వారా ఫోన్లను స్వాధీనం చేసుకునే అస్కారం ఉంటుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 726 చరవాణులను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని సి.పి. తెలిపారు.

లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఐకేపీ కేంద్రం ప్రారంభం

సిద్దిపేట, నవంబర్ 06 (సింగిడి)



నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించే ఐకేపీ కేంద్రాలు ప్రజలకు, ముఖ్యంగా మహిళా సంఘాల సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల రమేష్, ఉపసర్పంచ్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి శృతి, ఐకేపీ కేంద్రం మహిళా సంఘాల సభ్యులు, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు. ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ సామెల్. సిద్దిపేట్ అర్బన్ మండల్ అధ్యక్షులు కొమ్ము యాదగిరి. సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ బింగి యాదగిరి. బయ్యారం యాదగిరి టౌన్ అధ్యక్షుడు. గద్దల బాబు. వంగపల్లి అశోక్. బైరి నవీన్. గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తది

గాంధారి దుర్గానగర్ కాలనీలో వీధి కుక్కల బెడద

చిన్నారుల వెంటపడుతున్న కుక్కలు.. భయాందోళనలో కాలనీవాసులు ..ప్రమాదం జరిగేలోపే గ్రామపంచాయతీ అధికారులు స్పందించాలి

కామారెడ్డి గాంధారి నవంబర్ 06 (సింగిడి):

కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని దుర్గా నగర్ కాలనీలో వీధి కుక్కల సంచారం రోజురోజుకూ పెరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు రాకపోకలకు అంతరాయం కలిగించడమే కాకుండా చిన్నపిల్లల వెంటపడుతుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.కాలనీలోని వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో చిన్నారులు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఆటలాడుకునేందుకు బయటకు వచ్చే పిల్లల



వెంట కుక్కలు పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు సైతం వీధుల్లో వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు చెబుతున్నారు.ప్రమాదం జరిగాక స్పందిస్తారా? ముందే చర్యలు తీసుకోరా?వీధి కుక్కల సమస్యపై ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వీధి కుక్కలకు టీకాలు వేయించడం, సంతాన నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడం, కుక్కల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలిప్రజల భద్రత, ముఖ్యంగా చిన్నపిల్లల రక్షణను దృష్టిలో పెట్టుకుని గాంధారి గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని దుర్గా నగర్ కాలనీవాసులు కోరుతున్నారు. వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రమాదాలు జరగకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గోదావరి పుష్కరాల పకడ్బందీ కార్యాచరణ

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి):

2027లో రానున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణశ్రీలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో, పెద్దపల్లి జిల్లా పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతి శాఖ సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.



శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, అంచనా వ్యయం, అవసరమయ్యే నిధులు, విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలతో కూడిన నివేదికలను సోమవారం నాటికి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు.పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, రహదారుల పునర్నిర్మాణం, రవాణా మరియు పార్కింగ్ స్థలాల ఏర్పాటుపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక యంత్రాలు, విపత్తు నిర్వహణ ఏర్పాట్లను కార్యాచరణలో చేర్చాలని ఆదేశించారు. అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి వసతి, భోజనం, రవాణా సౌకర్యాలను ప్రతిపాదనల్లో స్పష్టంగా పేర్కొనాలన్నారు. సోమవారం నాటికి అందే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి):

రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని టీపీఎఫ్ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ కొన్నేళ్లుగా తమ సమస్యల సాధన కోసం ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. గతంలో పలుమార్లు నిరసనలు తెలిపినా నేటికీ సమ్మె చేయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

మరణంలోనూ మానవత్వపు వెలుగులు

నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు!
ఆప్తుడిని కోల్పోయిన విషాదంలోనూ ఆదర్శ నిర్ణయం తీసుకున్న మీడిదొడ్డి కుటుంబం..సాధా శివా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం.. కుటుంబ సభ్యులపై కాలనీవాసుల ప్రశంసలు.

గోదావరిఖని, నవంబర్ 06 (సింగిడి):

కుటుంబ సభ్యుడి మరణంతో తీరని విషాదంలో ఉన్నప్పటికీ, ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉన్నతమైన ఆలోచనతో మీడిదొడ్డి కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. జిమ్ కాలనీకి చెందిన మీడిదొడ్డి రాములు ఆకస్మిక మరణం అనంతరం ఆయన నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. సాధాశివా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాన ప్రక్రియను చేపట్టి తమ పెద్ద మనసును చాటుకున్నారు. ఈ మానవతా నిర్ణయంలో వరలక్ష్మి, ఈశ్వర్,



శోభ, మాధవి, లతలు కీలకంగా వ్యవహరించారు. తమ కుటుంబంలో విషాదం నెలకొన్న వేళ కూడా మరొకరికి చూపును ప్రసాదించాలనే ఆలోచన చేయడం ఎంతో గొప్ప విషయమని కాలనీవాసులు కొనియాడారు. మనిషి మరణించినా ఆయన చేసిన మంచి పని మరికొందరి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.మరణం తర్వాత కూడా మరొకరి కళ్లలో వెలుగులు నింపే నేత్రదానం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

లింగాపూర్ పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి

గోదావరిఖని, నవంబర్ 6 (సింగిడి) :

లింగాపూర్ ఆదర్శ పాఠశాల విద్యా ప్రగతికి మరింత ఊతమిచ్చేలా నూతన ప్రిన్సిపాల్‌గా నియమితులైన అంగోత్ శ్రీనివాస్‌కు 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటీవల ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టును భర్తీ చేస్తూ అంగోత్ శ్రీనివాస్‌ను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ప్రిన్సిపాల్‌తో చర్చించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి పేర్కొన్నారు.

సిద్దిపేట జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

సిద్దిపేట, నవంబర్ 06 (సింగిడి)

సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026–27కు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభించబడి, ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. లక్ష్మీ కిరణ్ తెలిపారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన తాగునీరు, నీడ, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, పాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, గన్నీ సంచులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు బాగా ఆరబెట్టి, తాలు, మట్టి, చెత్త ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ధాన్యంలో తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన పరిమితిలో ఉండేలా చూసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, తూకం వేసిన అనంతరం కొనుగోలు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు లేదా కేటాయించిన గోదాములకు రవాణా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన క్రమం ప్రకారం తమ సీనియారిటీని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు మరియు కేంద్రాల నిర్వాహకులు రైతులకు సీరియల్ నంబర్లను కేటాయించి, సీనియారిటీ వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు, తూకం రవాణా ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు.కావున, జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 418



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026–27 ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సూచించారు. ఐడీఓసి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం స్వీకరణ, మిల్లింగ్ మరియు కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి రైస్ మిల్లర్ తప్పని సరిగా జిల్లా మేనేజర్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ తో ఒప్పందం చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎలక్ట్రానిక్ బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని తెలిపారు. ఒప్పందం చేసుకొని, చెల్లుబాటు అయ్యే సమర్పించని మిల్లులకు ధాన్యం కేటాయింపు చేయబడదని స్పష్టం చేశారు. మిల్లర్లు తమ మిల్లుల్లో ధాన్యం దిగుమతి చేసుకునేందుకు అవసరమైన హమాలీలు, నిల్వ స్థలం, మిల్లింగ్ యంత్రాలు ఇతర మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి కేటాయించిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకొని, సకాలంలో మిల్లింగ్ పూర్తి చేసి, నిర్దేశిత గడువులోగా బియ్యాన్ని డెలివరీ చేయాలని తెలిపారు. ధాన్యాన్ని వేర్వేరుగా నిల్వ చేయాలని సూచించారు.

ఆర్టీసీ కార్మికుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి



నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవు
సిద్దిపేట ఆర్టీసీ డీఎం వ్యవహారశైలిపై విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట(సింగిడి)

ఆర్టీసీ డిపో మేనేజర్ కార్మికులతో వ్యవహరించిన తీరుపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారిని గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని పేర్కొన్నారు. సిద్దిపేట డీఎం స్థాయి అధికారి కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన అంశంపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీతో మాట్లాడి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆదేశించారు.విచారణలో ఘటనకు బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని, అధికారులు కార్మికుల పట్ల గౌరవ ప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం

సిద్దిపేట, నవంబర్ 06 (సింగిడి)

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పని తీరు మెరుగుపడాలని, విద్య, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద మొత్తం రూ.538 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. అన్ని పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి, అక్కడి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు అన్ని పాఠశాలల్లో నాణ్యతతో అమలయ్యేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

అతివ Athiva

మెంతులతో ఒత్తైన జుట్టు..

చుండ్రు సమస్యకు చెక్ పెట్టే సహజ చిట్కా!





ఆరోగ్యకరమైన, ఒత్తైన, పొడవైన జుట్టును కోరుకునే వారికి ఇది మంచి చిట్కా. మెంతులు కేవలం డయాబెటిస్ నియంత్రణకు మాత్రమే కాకుండా, జుట్టు సంరక్షణలో కూడా అద్భుతాలు చేయగలవని ఆయన నొక్కి చెప్పారు. డయాబెటాలజిస్టులు మెంతులకు సంబంధించిన పరిశోధనలు చేసి, డయాబెటిస్ నియంత్రణలో మెంతుల ప్రాముఖ్యతను కూడా నిరూపించారు. అయితే, మెంతులలో జుట్టు ఆరోగ్యానికి సంబంధించి ఇంకా అనేక ప్రయోజనాలు దాగి ఉన్నాయని ఆయన వెల్లడించారు.

మెంతులు చుండ్రును తగ్గించడానికి, జుట్టును పెంచడానికి , తలలో ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించడానికి చాలా మంచివని రుజువు చేశారు. జుట్టు రాలడానికి ప్రధాన కారణాలలో ఒకటి తలలోని ఇన్ఫెక్షన్లు, బలహీనమైన కుదుళ్లు. మెంతులు ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలవు. చుండ్రుతో బాధపడేవారికి, తరచుగా తలలో దురదలు, చిన్న కురుపులు, పొక్కులు వచ్చే వారికి ఈ చిట్కా ఎంతో మేలు చేస్తుంది. ఈ రకమైన బ్యాక్టీరియల్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లను మెంతుల ప్యాక్ తగ్గిస్తుంది. ఇది జుట్టు కుదుళ్లకు ఇన్ఫెక్షన్ వ్యాపించకుండా నిరోధించి, ఇంకా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. రాత్రిపూట మెంతులను పెరుగులో నానబెట్టండి. పెరుగు జుట్టుకు సహజమైన కండిషనర్‌గా పనిచేస్తుంది, మెంతులు మృదువుగా మారడానికి సహాయపడుతుంది. ఉదయం, నానబెట్టిన మెంతులను మెత్తని పేస్ట్‌గా చేసుకోవాలి. దీనికోసం మిక్సీని ఉపయోగించవచ్చు. ఈ మెంతుల పేస్ట్‌లో తగినంత నిమ్మరసం కలపాలి. నిమ్మరసం యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది, ఇది చుండ్రును తగ్గించడంలో మరియు తలలోని ఇన్ఫెక్షన్లను నయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తయారుచేసిన మెంతుల పేస్ట్, నిమ్మరసం మిశ్రమాన్ని తల మాడుకు బాగా పట్టించాలి. జుట్టు కుదుళ్ల నుండి చివర్ల వరకు పూర్తిగా అప్లై చేయాలి. ప్యాక్‌ను అప్లై చేసిన తర్వాత అరగంట నుండి 45 నిమిషాలు లేదా గంట సేపు అలాగే ఉంచాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. షాంపూ తేలికపాటిది వాడటం మంచిది. వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఈ మెంతుల ప్యాక్‌ను ఉపయోగించవచ్చు. చుండ్రు తీవ్రత ఎక్కువగా ఉన్నవారు నిరంతరం కొన్ని వారాల పాటు వాడటం వల్ల త్వరగా ఉపశమనం లభిస్తుంది.



మొండి జలుబు పోవాల్సిందే...

అల్లం వంకాయ కూర తింటే..



పండుగ వచ్చిందంటే చాలు ఉపవాసాలు, వ్రతాలు, పూజలతో పాటు ప్రత్యేక వంటకాలకు ప్రాధాన్యత ఉంటుంది. వ్రత దీక్షలో ఉన్నవారు తినడానికి అనుకూలమైన అల్లం వంకాయ కూర ఒక సాంప్రదాయక, శుద్ధ సాత్విక వంటకం. ఉల్లిపాయలు, వెల్లుల్లిని వాడకుండా తయారుచేసే ఈ కూర ఆలయాల్లో చేసే వంటకాల రుచిని పోలి ఉంటుంది.

ఈ అల్లం వంకాయ కూరకు తాజా అల్లం, తెల్ల వంకాయలు వాడాలి. 30-35 గ్రాముల అల్లాన్ని మెత్తగా దంచి పక్కన ఉంచుకోవాలి. అల్లాన్ని రోట్లో దంచడం వేయడం వల్ల అది చితికి రసం విడుదలవుతుంది. ఇది మిక్సీలో బరకగా రుబ్బడం కంటే ఎక్కువ రుచిని ఇస్తుందని పంట నిపుణులు సూచిస్తారు.

కూర తయారీకి ముందుగా ఆరు నుంచి ఏడు టేబుల్ స్పూన్ల నూనెను వేడిచేయాలి. ఈ కూరకు నూనెలు ఎక్కువగా ఉంటేనే రుచి పెరుగుతుంది. వేడెక్కిన నూనెలో ఒక టీస్పూన్ ఆవాలు, రెండు ఎండుమిర్చి ముక్కలు వేసి, మిర్చి నల్లబడేంత వరకు వేపాలి. ఇలా చేయడం వల్ల వంటకానికి ఒక ప్రత్యేకమైన స్మోకీ రుచి వస్తుంది. ఆ తర్వాత ఒక టేబుల్ స్పూన్ పచ్చిశనగపప్పు వేసి ఎర్రగా వేపాలి. ఈ దశలో అల్లంలో ఉడికిన నూనె అన్నంతో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుందని అంటారు.

పప్పు ఎర్రబడ్డాక అర టీస్పూన్ జీలకర్ర, ఇంగువ, ఒక రెబ్బ కరివేపాకు వేసి వేపాలి. కరివేపాకు వేగిన తర్వాత, ముందుగా నూరుకున్న అల్లం ముద్దను వేసి రెండు, మూడు నిమిషాల పాటు వేపాలి. అల్లం పచ్చి వాసన పోయిన తర్వాత, రెండు పచ్చిమిర్చిని చీరి వేసి వేపాలి. ఉల్లిపాయలు తినేవారు ఈ దశలో చిన్న ఉల్లిపాయ తరుగు కూడా వేసుకోవచ్చు. అయితే, అది వేస్తే ఒక రుచి, వేయకపోతే ఒక రుచి వస్తుంది.

తర్వాత ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి, పావు టీస్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ పొడి మసాలాలు నూనెలో కాస్త వేగాక, సుమారు 500 గ్రాముల తెల్ల వంకాయ ముక్కలను వేయాలి. వంకాయ ముక్కలను క్యూబ్స్‌గా తరగాలి. వంకాయ ముక్కలకు మసాలాలు పట్టిన తర్వాత, మూత పెట్టకుండా మూడు, నాలుగు నిమిషాల పాటు వేపాలి. ఆ తర్వాత మూత పెట్టి, మీడియం







ఫ్లేమ్‌లో వంకాయ మెత్తబడేంత వరకు మగ్గనివ్వాలి. వంకాయ పూర్తిగా ఉడికి, మెత్తబడిన తర్వాత దండిగా కొత్తిమీర తరుగు చల్లి, మరొక రెండు నిమిషాల పాటు మగ్గించి స్టవ్ ఆఫ్ చేయాలి.

స్టాక్ మార్కెట్లలో బుల్ జోరు..

1,718 పాయింట్లు

ఎగబాకిన సెన్సెక్స్, 25,000 మార్కును దాటిన నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో పాటు బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాల షేర్లలో భారీ కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలు సరికొత్త ఉత్సాహంతో దూసుకెళ్లాయి. గతంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పెట్టుబడుల కొరత ఉందన్న సాకుతో భారతీయ మార్కెట్లను పక్కన పెట్టిన విదేశీ ఇన్వెస్టర్లు, ఇప్పుడు మారిన 'యాంటీ AI' సెంటిమెంట్‌తో తిరిగి మన మార్కెట్లలో కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,718 పాయింట్లు లాభపడి 81,028 వద్ద స్థిరపడగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 493 పాయింట్లు పుంజుకుని కీలకమైన 25,000 మార్కును దాటుతూ 25,030 వద్ద ముగిసింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల కొనుగోళ్లు తిరిగి పుంజుకోవడం, ముడి చమురు ధరలు స్థిరంగా కొనసాగడం మార్కెట్ సెంటిమెంట్‌కు మరింత బలాన్నిచ్చాయని విశ్లేషకులు తెలిపారు. సూచీల భారీ ర్యాలీతో ఇన్వెస్టర్ల సంపద లక్షల కోట్ల రూపాయలు పెరిగింది. అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లోనే ముగియడంతో దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల సందడి నెలకొంది.

బ్లింకిట్ అంబులెన్స్ ఛార్జీల్లో మార్పులు



క్విక్ కామర్స్ దిగ్గజం ఎటర్నల్ తన బ్లింకిట్ 10-మినిట్ అంబులెన్స్ సేవల్లో కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు పూర్తిగా ఉచితంగా అందించిన ఈ అంబులెన్స్ సేవల్లో, ఇకపై నాన్-ఎమర్జెన్సీ ప్రయాణాలకు రూ. 2,500 వసూలు చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ వెల్లడించారు. ఉచితం కావడంతో చాలామంది సాధారణ హాస్పిటల్ చెకప్‌లు, రొటీన్ విజిట్లు, ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లేందుకు కూడా అత్యవసర అంబులెన్సులను బుక్ చేస్తున్నారని, వీటిని ఉబర్ లేదా సాధారణ వాహనాల్లో కూడా పూర్తి చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఉచిత సేవల దుర్వినియోగం వల్ల నిజంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు నిమిషాల వ్యవధిలో అందుబాటులో ఉండాల్సిన ఆక్సిజన్, పారామెడిక్ సదుపాయాలు కలిగిన అంబులెన్సులు సమయానికి దొరకడం లేదని, అందుకే ఈ ఛార్జీల నిర్ణయం తీసుకున్నామని గోయల్ వివరించారు. అయితే, ప్రాణాపాయ పరిస్థితులు, తీవ్రమైన అత్యవసర కేసులకు మాత్రం అంబులెన్స్ సేవలు ఎప్పటిలాగే పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయి. నాన్-ఎమర్జెన్సీ కేటగిరీ కింద వసూలు చేసే మొత్తం ఎటర్నల్ ఫౌండేషన్‌కు ఉపయోగపడుతుందని కంపెనీ పేర్కొంది.



బడ్జెట్ ధరలో స్పోర్టీ లుక్‌తో కూడిన

టాప్ 3 ఇ-బైక్‌లు.. 343 రేంజ్..!

భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్, ముఖ్యంగా ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ విభాగం, ప్రస్తుతం మార్పులకు లోనవుతోంది. అధునాతన బ్యాటరీ టెక్నాలజీ, అద్భుతమైన పనితీరు, స్టైలిష్ లుక్స్‌తో కూడిన ఉత్తమ ఎలక్ట్రిక్ బైక్‌లను కొనుగోలు చేయాలనుకునే కస్టమర్ల కోసం, 2026లో టాప్ 3 ఎలక్ట్రిక్ బైక్‌లను ఇప్పుడు చూద్దాం.

అల్ట్రావైలెట్ X47: అల్ట్రావైలెట్ వారి శ47 వెనమ్ అనేది స్పోర్టీ క్రాస్ఓవర్ డిజైన్‌తో కూడిన, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎలక్ట్రిక్ బైక్. ఇది వేగం, టెక్నాలజీ, రోజువారీ వినియోగాన్ని ఇష్టపడే రైడర్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. మోటార్ - 30 kW మోటార్, గరిష్ట వేగం - 155 కి.మీ/గం, మైలేజ్/రేంజ్ - బ్యాటరీ వేరియంట్‌ను బట్టి, ఇది ఒకే పూర్తి ఛార్జ్‌పై 227 కి.మీ. నుండి గరిష్టంగా 343 కి.మీ. వరకు ప్రయాణించగలదు. ప్రారంభ ధర - సుమారు రూ. 2.65 లక్షలు (ఎక్స్-షోరూమ్). అత్యుత్తమ పనితీరును, సుదూర ప్రయాణాలను కోరుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక.

Ultraviolette F77: వేగ ప్రియులను ఆకట్టుకునేలా రూపొందించిన మరో ప్రీమియం ఎలక్ట్రిక్ బైక్ అల్ట్రా వయొలెట్ F77. దీని ఆకర్షణీయమైన రూపం, అత్యాధునిక సాంకేతికత మార్కెట్లో దీనికి ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తాయి. మోటార్ - వేరియంట్‌ను బట్టి 30 నిజె వరకు శక్తిని అందిస్తుంది.

గరిష్ట వేగం - 155 కి.మీ/గం. ప్రామాణిక మోడల్ - సుమారు 211 కి.మీ. రీకండిషన్డ్ మోడల్ - 323 కి.మీ. ప్రారంభ ధర - సుమారు రూ. 3.09 లక్షలు (ఎక్స్-షోరూమ్). స్పోర్టీ రైడింగ్, ప్రీమియం ఫీచర్లను ఇష్టపడే వారికి ఇది ఒక ఉత్తమమైన ఎంపిక.



Oben Rorr Evo: అత్యంత ఖరీదైన ప్రీమియం బైక్‌ల జోలికి వెళ్లకుండా, సరసమైన ధరలో స్పోర్టీగా కనిపించే ఎలక్ట్రిక్ బైక్‌ను కోరుకునే వారి కోసం ఓపెన్ రోడ్ ఇవో మోడల్ రూపొందించారు. మోటార్ - 9 kW మోటార్, గరిష్ట వేగం - 110 కి.మీ/గం, మైలేజ్/రేంజ్ - ఒకే పూర్తి ఛార్జ్‌పై 180 కి.మీ. వరకు, ప్రారంభ ధర - సుమారు రూ. 1.40 లక్షలు (ఎక్స్-షోరూమ్). ప్రతిరోజూ ఆఫీసుకు ప్రయాణించే వారికి, తక్కువ బడ్జెట్ వినియోగదారులకు ఇది ఒక గొప్ప ఎంపిక అవుతుంది.

స్మార్ట్‌ఫోన్ కొనేవారికి ధరల షాక్

రాబోయే రోజుల్లో కొత్త స్మార్ట్‌ఫోన్, ముఖ్యంగా రూ. 16,500 కంటే తక్కువ ధర ఉండే బడ్జెట్ ఆండ్రాయిడ్ ఫోన్లు కొనడం మరింత ఖరీదైన వ్యవహారంగా మారనుంది. గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తాజా నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల కోసం మెమొరీ చిప్‌లకు విపరీతమైన డిమాండ్ పెరగడమే దీనికి ప్రధాన కారణం. వచ్చే ఏడాది నాటికి ప్రపంచ మెమొరీ డిమాండ్‌లో 60 శాతం వాటా ఏఐ పరిశ్రమకే వెళ్లనుండటంతో, తయారీదారులకు మెమరీ సరఫరా కొరత ఏర్పడి ఒక్కో ఫోన్ మెమరీ ఖర్చు రూ. 1,900 నుండి ఏకంగా రూ. 5,700-6,150కి (మూడు రెట్లు) పెరగనుంది. బడ్జెట్ ఫోన్ల ఖర్చులో 60 శాతం మెమొరీదే కావడం వల్ల, స్మార్ట్‌ఫోన్ కంపెనీలు తమ లాభాలను కాపాడుకోవడానికి ధరలను 30 శాతం వరకు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని నివేదిక అభిప్రాయపడింది. ఖర్చులు తగ్గించుకునేందుకు తయారీదారులు పాత తరం ప్రాసెసర్లను



ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నాచారం, నవంబర్ 6 (సింగిడి): నాచారం సర్కిల్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు రూ. 2 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం వివిధ కాలనీల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నవోదయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు. రాజీవ్ నగర్ కాలనీ గ్రౌండ్‌లో రూ. 13 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ కోసం. బక్కిగూడ కాలనీలో రూ. 34. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్నసీసీ రోడ్డు నిర్మాణ పనులకు. లక్ష్మీనగర్ స్మశాన వాటికలో రూ. 1 కోటి 55 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు. హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 రూ. 34 లక్షల అంచనా వ్యయంతో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి దిగువ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు. తిరుమలనగర్ కాలనీ గ్రౌండ్‌లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్స్, వాక్‌వే నిర్మాణ పనులకు. కృష్ణానగర్ కాలనీ గ్రౌండ్‌లో రూ. 36 లక్షల అంచనా వ్యయంతో చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు, ఇప్పటికే ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఏఈ స్పందన, నాయకులు ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శివరాం ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, దేవేందర్ కుమార్, నరసింహ గౌడ్, మల్లారెడ్డి, దేవి రాజ్, చారి, బాలయ్య గౌడ్, రాజు, మల్లేష్ గౌడ్, అమరేంద్రబాబు, సింగపాక లింగం, రామకృష్ణ, కిరణ్, జయపాల్, లింగం, పోచయ్య, అంజయ్య, సుధాకర్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, కుమార్, చంద్రశేఖర్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ళు పేదలకు వరం

ఎమ్మెల్యే కాలె యాదయ్య



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు వరంతో సమానమని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఉపవాసం గడిపిన స్వంత ఇళ్ళు పదిలమని అన్నారు. కూడు గూడు ప్రతి మనిషికి అనివార్యమని అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణం ఖర్చుతో కూడినది కావడంతో స్వంత ఇంటి కల స్వప్నంగా మిగిలుతోందని కల సాకారం చేయాల్సిన భాధ్యతను ప్రభుత్వం తీసుకుని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇంటిని మంజూరి చేస్తోందని ఆయన అన్నారు. ఇళ్ళు మంజూరైనా వారు ఉన్నదాంట్లో ఆకర్షనియంగా అందంగా నిర్మాణం చేసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేసుకోవాలని ఎల్ నినో ప్రభావంతో నీటిఎ సమస్య ఏర్పడనున్నదనే హెచ్చరికలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ నాగిరెడ్డి, మానిక్యం, శ్రీనివాస్, డైరెక్టర్ ఖదీర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పర్యటన

లక్ష్మీ నగర్ కాలనీలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, నవంబర్ 6 (సింగిడి): బొంతు శ్రీదేవి యాదవ్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నప్పుడు చర్లపల్లి డివిజన్ కు శాంక్షన్ అయిన రూ. 2.87 లక్షల పనులను, ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ పనులలో భాగంగా గురువారం లక్ష్మీ నగర్ కాలనీలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. కాలనీలోని రోడ్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, మిగతా సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీ నగర్ రోడ్ 500 మీటర్ల రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు పని పూర్తయితే కాలనీ వాసులకు రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, త్వరలోనే మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు బొడిగ ప్రభు గౌడ్, సదానంద్, వెంకట్ గౌడ్, శ్యామ్, లక్ష్మీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగ రంజిత్, కౌండల్ రెడ్డి, అశోక్ కుమార్, భిక్షపతి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, శివ చరణ్, దిలీప్ శర్మ, సంతోష్ రెడ్డి, అశోక్, శ్రీ వర్ధన్, సుప్రియ, వరలక్ష్మి, మహమ్మద్, రామాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2.70 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): జిల్లా పరిధిలోని పరిగి నియోజకవర్గం పూడూరు మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన 21 మంది రైతులకు ఆయా రుణాలకు సంబంధించిన రూ. 2 కోట్ల 70 లక్షల విలువైన చెక్కులను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గురువారం ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సురేందర్ ముదిరాజ్,డైరెక్టర్లు, సర్పంచులు,ఉప సర్పంచ్,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రపురి కాలనీ డివిజన్ సమగ్ర అభివృద్ధియే లక్ష్యం

డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

14 లక్షలతో డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



జవహర్ నగర్, నవంబర్ 6 (సింగిడి): చంద్రపురి కాలనీ సమగ్ర అభివృద్ధి యే లక్ష్యంగా పనిచేస్తున్నామని చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ మోహన్ రావు నగర్ కాలనీ లో 14 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ... చంద్రపురి కాలనీ డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారింగుల రాజు గౌడ్, పసుపులేటి భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు గోనె చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, అధికార ప్రతినిధి మొగిలిపాక పరశురామ్, కోశాధికారి అశోక్ గుప్తా, సాయి కృష్ణ (మిట్టు), కాలనీ అధ్యక్షులు సార్ల రమేష్, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, నాయకులు సత్యనారాయణ చారి, సత్య, అశోక్ తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ కే యం పి యం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు దుస్తులు ఐడి కార్డులు పంపిణీ



కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (సింగిడి): ఎస్ కె ఎం పి ఎం గవర్నమెంట్ వోకేషనల్ జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్ మేడ్చల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు అందించిన యూనిఫామ్స్, విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు, రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ చైర్మన్ ఏవి రావు, కళాశాల ప్రిన్సిపల్ మైమున్, వెలుగు ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నారాయణరావు చేతుల మీదగా విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనిఫామ్ అనేది కేవలం దుస్తులు మాత్రమే కాదు అది మన అందరిలో సమానత్వాన్ని, క్రమశిక్షణను, ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. ఐడి కార్డ్ అనేది విద్యార్థి గుర్తింపు ఆ కళాశాలకు చెందినవారు అని తెలియజేసే గుర్తింపు మాత్రమే కాకుండా బాధ్యత కూడా గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మంచి విద్యార్థులుగా, మంచి పౌరులుగా ఎదగండని కళాశాల ప్రిన్సిపల్ మైమున్, విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మెదక్ రూరల్ సీఐ

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కృష్ణమూర్తి



కొల్చారం, నవంబర్ 6 (సింగిడి): మండల కేంద్రమైన కొల్చారం లోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మెదక్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కృష్ణమూర్తి గురువారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల స్థితిగతులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు, సిబ్బంది పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల రికార్డులను పరిశీలించిన సీఐ, దర్యాప్తు ఏ దశలో ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సీఐ కృష్ణమూర్తి సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీసుల పనితీరు ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్,ఏఎస్సై లక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది పీసీ ప్రవీణ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన హ్యుందాయ్ బయోన్ కారును ప్రారంభించిన ఎమ్మెల్యే



కాప్రా, నవంబర్ 6 (సింగిడి): బేగంపేటలోని నియాన్ హ్యుందాయ్ షోరూమ్‌లో గురువారం నిర్వహించిన బయోన్ కారు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని నూతన హ్యుందాయ్ బయోన్ కారును ఘనంగా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షోరూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వాహనం వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత కేఎం.పాండు ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (సింగిడి): కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ కేఎం.పాండు 8వ వర్ధంతి సందర్భంగా చింతల్‌లోని కేఎం.పాండు మార్గ్ వద్ద నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన తనయుడు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ కేఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేఎం.పాండు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుచూపుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అక్షరాస్యతతోనే పేద ప్రజల జీవితాల్లో నిజమైన వెలుగులు నిండుతాయని బలంగా విశ్వసించి, విద్యకు విశేష ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కుటుంబాల జీవితాల్లో మార్పునకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న కేఎం.పాండు ఎంతోమందికి రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ, ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని స్వర్గీయ కేఎం.పాండు కు ఘనంగా నివాళులర్పించారు.

కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేనేజర్ పవన్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): ప్రజలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భీమా పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు మేనేజర్ పవన్ అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చించల్ పేట గ్రామంలో సీ ఎఫ్ ఎల్ అధికారి సురేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అనసూజా అనంత రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఆర్ బి ఐ ఆధ్వర్యంలో బ్యాంకు నిర్వహిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన పథకం ద్వారా రూ 432 కే భీమా చేయించుకోవచ్చని అన్నారు. అందుకు 18 సంవత్సరాలు నిండిన 40 సంవత్సరాల వయసు వారందరు అర్హులని చెప్పారు. అదేవిధంగా ప్రధాన మంత్రి సురక్ష యోజన భీమా కూడా ఉన్నదని అన్నారు. ఈ భీమా చేయించుకొనే వారు 18 సంవత్సరాలనుండి 70 సంవత్సరాల వరకు 20 రూపాయల ప్రీమియంతో చేయించుకోవాలని ఆయన చెప్పారు. జీవన జ్యోతి, సురక్ష రెండు భీమా చేసుకుంటే రెండు కలిపి నాలుగు లక్షల వరకు భీమా వర్తిస్తోందని అన్నారు. అదేవిధంగా అటల్ పెన్షన్ పథకం కూడా ఉన్నదని తెలిపారు. ఆర్థిక స్థోమతను బట్టి ఈ పథకంలో చేరవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్ లైన్ లావాదేవీలు జరుపుతున్న వారు ఈ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, బ్యాంక్ వ్యవహారాల ప్రతినిధి ఆర్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి జగదీశ్, గుడిసె నర్సింలు, మల్లేశం పాల్గొన్నారు.

స్థితి గతులను మార్చేది చదువు ఒక్కటే

డాక్టర్ చంద్రప్రియ



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): స్థితి గతులను ఆమాంతం మార్చగల శక్తి చదువు ఒక్కదానికే ఉన్నదని మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రప్రియ అన్నారు. జిల్లా పరిధిలోని మర్పల్లి మండల కేందంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆటవస్తువులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశను సద్వినియోగం చేసుకున్న వారందరు జీవితంలో మంచి స్థాయిని కలిగి ఉంటారని అన్నారు. అమూల్యమైన ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో ఆటవస్తువులు అందించినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించాలి

రూ.10 వేల కోట్ల కరువు నివారణ నిధులు కేటాయించాలి



కొల్చారం, నవంబర్ 6 (సింగిడి): మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించి, కరువు నివారణ చర్యల కోసం రూ. 10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం కొల్చారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారికి సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కోశాధికారి నరసమ్మ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరసమ్మ మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యం కారణంగా మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో సుమారు 90 శాతం మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు, వ్యవసాయదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మనోహరాబాద్ మండలంలో ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారో వ్యవసాయ అధికారులు లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో సాగు జరుగుతున్నప్పుడు కేవలం మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించాలని, రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య పాల్గొన్నారు.

నవంబర్ 13న ప్రభుత్వ పాఠశాల భూ పరిరక్షణకు భారీ ర్యాలీ



కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పాఠశాల భూమి పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా 2026 నవంబర్ 13వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో భారీ స్కూల్ పరిరక్షణ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల స్థలాన్ని శాశ్వతంగా ప్రభుత్వ ఆధీనంలో పరిరక్షించాలని, ఆక్రమణ ఆరోపణలపై విచారణ జరిపించాలని, పాఠశాలకు అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయులను కల్పించాలని డిమాండ్ చేశారు. పాఠశాల భూమిని కాపాడుకుందాం -- విద్యార్థుల భవిష్యత్తును రక్షించుకుందాం అనే నినాదంతో జరిగే ఈ ర్యాలీని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు ఆకుల సతీష్, వెంకటరామయ్య, మేడా శ్రీనివాస్, మల్యాల రమణి, మురళి, తులసిదాస్, లోకనాథం పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపుపై రైతులు ప్రత్యేకదృష్టి సారించాలి





- **బిందు, తుంపర సేద్యంతో నీటి వృథాను అరికట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు**
- **జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి సోమేశ్వరరావు**

సంగారెడ్డి బ్యూరో , నవంబర్ 6 (సింగిడి): ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో నీటి లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన కోహీర్, జహీరాబాద్, ఝరాసంగం మండలాల్లోని రైతుల పొలాలను సందర్శించి, ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న బిందు సేద్యం, తుంపర సేద్యం యూనిట్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగం, వాటి ద్వారా రైతులు పొందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిందు, తుంపర సేద్య పద్ధతుల ద్వారా పంటలకు అవసరమైన నీటిని సరైన సమయంలో, తగిన పరిమాణంలో అందించ వచ్చని తెలిపారు. తద్వారా నీటి వృథాను గణనీయంగా తగ్గించడంతో పాటు, తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడే పరిస్థితుల్లో సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు ఆధునిక సూక్ష్మ సేద్య పద్ధతులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మంచి ఫలితాలు సాధిస్తుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రైతు నీటి పొదుపు పద్ధతులను అనుసరిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో మహేంద్ర ఇరిగేషన్ జైపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఢిల్లీ వరల్డ్ స్కూల్ సమీపంలో మందుబాబుల వీరంగం!

రాత్రివేళ మద్యం సేవిస్తూ హల్‌చల్..

రోడ్లపై పగిలిన సీసాలు, రాళ్లు

ఆదర్శనగర్ కాలనీవాసుల్లో భయాందోళన..

పోలీసులు నిఘా పెంచాలి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఆదర్శనగర్ కాలనీ సమీపంలో మందుబాబుల ఆగడాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఢిల్లీ వరల్డ్ స్కూల్ ముందు ఉన్న వెంచర్ ప్రాంతాన్ని కొందరు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో అక్కడ మద్యం సేవిస్తూ వీరంగం సృష్టిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. మద్యం సేవించిన అనంతరం ఖాళీ సీసాలను పగలగొట్టి రోడ్లపై పడేయడం, రాళ్లను రహదారులపై చెల్లాచెదురుగా వదిలివెళ్లడం పరిపాటిగా మారిందని చెబుతున్నారు. అంతేకాకుండా ఆదర్శనగర్ కాలనీ నుంచి కొందరు యువకులు బైకులను అతివేగంగా నడుపుతూ రాకపోకలు సాగించడంతో పాటు గుంపులుగా గుమికూడడం కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదే ప్రాంతంలో సిగరెట్లు, గంజాయి సేవిస్తున్నారనే ప్రచారం కూడా స్థానికంగా కలకలం రేపుతోంది. అయితే ఈ ఆరోపణలపై పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

-పాఠశాల సమీపంలోనే ఇలాంటి పరిస్థితులా?

ఒకవైపు పాఠశాల, మరోవైపు నివాస కాలనీ ఉండటంతో ఈ ప్రాంతంలో రాత్రివేళ జరుగుతున్న పరిణామాలు స్థానికులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మద్యం మత్తులో ఉన్న వ్యక్తుల మధ్య గొడవలు జరిగితే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు. రోడ్లపై పగిలిన మద్యం సీసాలు, రాళ్ల కారణంగా వాహనదారులు, పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూలు బస్సులు, పాదచారులకు కూడా ప్రమాదం పొంచి ఉంది.

-పోలీసులు నిఘా పెంచాలని ప్రజల డిమాండ్

ఢిల్లీ వరల్డ్ స్కూల్ పరిసరాలు, ఆదర్శనగర్ కాలనీ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. వెంచర్ ప్రాంతంలో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రాత్రివేళ అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై నిఘా పెట్టాలని, పెట్రోలింగ్ చేయాలని సూచిస్తున్నారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉంది. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని ఆదర్శనగర్ కాలనీవాసులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



భూ రీసర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

● అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

రంగారెడ్డి ప్రతినిధి,నవంబర్ 6 (సింగిడి): భూ రికార్డుల ప్రక్షాళన, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. భూ భారతి కార్యక్రమంలో భాగంగా గురువారం మంచాల్ మండలం మనోరాబాద్ గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధ్యక్షతన భూ రీసర్వే గ్రామసభ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భూ రికార్డులను ఆధునికీకరించడం, భూముల కొలతల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, సరిహద్దు వివాదాలను నివారించడం, భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడమే భూ రీసర్వే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూములను అత్యంత ఖచ్చితత్వంతో సర్వే చేసి, డిజిటల్ భూ రికార్డులను రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. రీసర్వే ద్వారా సరిహద్దులు స్పష్టంగా గుర్తించబడటం వల్ల రైతుల మధ్య వివాదాలు తొలగిపోతాయని, పాత రికార్డులు డిజిటలైజ్ కావడం ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఆక్రమణల గుర్తింపు సులభం కావడంతో పాటు, రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు పొందేందుకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత నిబంధనల ప్రకారం కొత్త పట్టా వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తామని చెప్పారు. గ్రామసభలో అధికారులు మనోరాబాద్ భూ వివరాలను వెల్లడించారు. గ్రామంలో మొత్తం భౌగోళిక విస్తీర్ణం 288 ఎకరాల 07 గుంటలు కాగా, మొత్తం 48 సర్వే నంబర్లు ఉన్నాయి.



ఇందులో పట్టా భూమి 267 ఎకరాల 16 గుంటలు, ప్రభుత్వ భూమి 18 ఎకరాల 35 గుంటలుగా తేల్చారు. ప్రభుత్వ భూముల్లో ఎండోమెంట్ భూమి 3 ఎకరాలు, సాధారణ ప్రభుత్వ భూమి 10 ఎకరాల 05 గుంటలు, లావణ్య పట్టా భూమి 5 ఎకరాల 30 గుంటలుగా గుర్తించినట్లు తెలిపారు. రీసర్వే చేయాల్సిన సబ్‌డివిజన్ నంబర్లు 388 ఉన్నట్లు వెల్లడించారు. ఈ భూ రీసర్వే ప్రక్రియలో రైతులందరూ చురుగ్గా పాల్గొని అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతులు తమ పాత రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్‌లను సిద్ధంగా ఉంచుకుని, సర్వే సమయంలో సరిహద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎస్ఎల్ఆర్ ఎం. రామ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్ వి. ప్రసాద్ రావు, ఇబ్రహీంపట్నం డివ్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే డి. శ్రీనివాస్, మండల సర్వేయర్ ఎస్.వి. ధనశ్రీ, మంచాల్ మండల లైసెన్స్ సర్వేయర్లు, గ్రామ పాలన అధికారి ఎన్. జంగయ్య, సర్పంచ్ ఎ. సంజీవ రెడ్డి, మండల సిబ్బంది గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలంపూర్ సమగ్రవారసత్వ, పర్యాటక, పట్టణ పునరుజ్జీవన ప్రాజెక్టు -- రూ.57.50 కోట్లు

● జోగులాంబ ఆలయ అభివృద్ధి, మున్సిపాలిటీ ఆధునికీకరణకు మహత్తర ప్రణాళిక

● జిల్లా కలెక్టర్ విశేష కృషితో అలంపూర్ చారిత్రక వైభవానికి ఆధునిక హంగులు

● అలంపూర్‌ను అంతర్జాతీయ స్థాయి వారసత్వ, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల బ్యూరో, నవంబర్ 6 (సింగిడి): అలంపూర్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన రూ. 57. 50 కోట్ల అలంపూర్ వారసత్వ, పర్యాటక మరియు పట్టణ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఆమోదం లభించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వ నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం పొందిన తెలంగాణ రాష్ట్రంలోని ఐదు ప్రధాన నగర అభివృద్ధి ప్రాజెక్టుల్లో అలంపూర్ ఇంటిగ్రేటెడ్ హెరిటేజ్,టూరిజం అండ్ అర్బన్ రీజనరేషన్ ప్రాజెక్టుకు స్థానం లభించడం జోగులాంబ గద్వాల జిల్లాకు గర్వకారణమని తెలిపారు. మొత్తం రూ. 57. 50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం 25 శాతం వాటాగా రూ. 14. 38 కోట్లు,రాష్ట్రప్రభుత్వం 25 శాతం వాటాగా రూ. 14. 38 కోట్లు, మిగిలిన 50 శాతం వాటాగా రూ. 28. 75 కోట్లను మార్కెట్ ఫైనాన్స్ వరల్డ్ బ్యాంక్ ద్వారా సమకూర్చనున్నట్లు వెల్లడించారు. ఆలంపూర్ వారసత్వ సంపద పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి, భక్తులు



మరియు పర్యాటకులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యంగా ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదన రూపకల్పన నుంచి ఉన్నతస్థాయిలో సమర్పణ వరకు జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ,నిరంతర పర్యవేక్షణతో పాటు మున్సిపల్ పరిపాలన శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయ కృషి వల్ల ఆలంపూర్ ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో ఆమోదం లభించిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు,సంబంధిత శాఖల సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అలంపూర్ లోని ప్రధాన రహదారులు,అంతర్గత రహదారుల అభివృద్ధి,స్పాంజ్ పార్క్,పుష్కర ఘాట్ పునరుద్ధరణ, ఆధునిక పార్కింగ్ సదుపాయాల కల్పన,పాదచారుల కోసం ప్రత్యేక పెడెస్ట్రియన్ కారిడార్ల నిర్మాణం, ల్యాండ్‌స్కేపింగ్ ద్వారా పట్టణ సుందరీకరణ,ఆధునిక వీధి దీపాల ఏర్పాటు వంటి తదితర పనులను చేపడతామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా అలంపూర్ చారిత్రక వైభవం మరింత ఇనుమడించడంతో పాటు,భక్తులు మరియు పర్యాటకులకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి,ప్రముఖ పర్యాటక ఆకర్షణగా నిలవనుందని పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): రంగారెడ్డి జిల్లాలో భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు కిరణ్మయి, చంద్రా రెడ్డితో కలిసి ఆర్డీఓలు, తహసీల్దార్లు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి, జీవో 118, 59, యూఎల్‌సీ, 90-డి, 92 దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న సుమారు 22 వేల దరఖాస్తులను నవంబర్ 15లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అలాగే జీవో 118 దరఖాస్తులను వారం రోజుల్లోగా, జీవో 59, 92 దరఖాస్తులను 15 రోజుల్లోగా క్లియర్ చేయాలని ఆదేశించారు. యూఎల్‌సీకి సంబంధించి జీవో 455, 456, 740 కింద ఉన్న మాన్యువల్ దరఖాస్తులను రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా పరిష్కరించాలని సూచించారు.

భూ రీసర్వేపై ప్రత్యేక దృష్టి:

భూ రీసర్వే ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామసభలకు కనీసం వారం రోజుల ముందే నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ, రోడ్లు-భవనాలు, ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల వివరాలను సేకరించి, ఆయా శాఖల అధికారుల సమక్షంలో సరిహద్దులను



నిర్ధారించాలని, వారి అభిప్రాయాలు, సంతకాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామసభల నిర్వహణలో నిర్దేశిత ఎస్ఓపీని తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి హాజరై, సమావేశ మినిట్స్‌ను అధికారిక రిజిస్టర్లలో నమోదు చేసి హాజరైన వారి సంతకాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ-సర్వేకు సంబంధించిన 13 ఫార్మాట్లను సక్రమంగా నిర్వహిస్తూ, సర్వే బౌండరీస్ యాక్ట్--1923, తెలంగాణ భూభారతి చట్టం--2024 నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

ప్రభుత్వ, రిజర్వ్, ఇతర శాఖల భూముల విషయంలో క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని కలెక్టర్ హెచ్చరించారు. నోటీసుల జారీ, సరిహద్దుల నిర్ధారణ, గ్రామసభ మినిట్స్ సహా అన్ని రికార్డులను భద్రపరచాలని ఆదేశించారు. తప్పుడు నివేదికలు సమర్పించడం, రికార్డుల తారుమారు, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠినమైన శాఖాపరమైన,క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు డాక్టర్ కిరణ్మయి, చంద్రారెడ్డి, ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, డీఆర్ఓ శారదా దేవి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, సర్వేయర్లు, యూఎల్‌సీ విభాగం అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, గ్రామపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ, అక్టోబర్ 5 (నినాదం): పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హసన్ పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుడు పున్నం మురళి రజిత నిర్మించుకున్న నూతన ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెడుతున్న లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబం సుఖసంతోషాలతో పాటు,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను నిజం చేస్తున్నామని తెలిపారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి కేవలం నివాసం మాత్రమే కాదని, అది ఆత్మగౌరవానికి, భద్రతకు, భవిష్యత్తుకు ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు నాణ్యతతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ గాజు కృష్ణవేణి యుగేందర్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కుమారస్వామి, డైరెక్టర్లు రత్నాకర్, ఐలి గౌడ్, మల్లారెడ్డిపల్లె మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గట్ల సాంబయ్య,జిల్లా యువజన నాయకులు జెట్టి యుగేందర్, అర్వపల్లి సర్పంచ్ ప్రభాకర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు వేగం..

80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి!

జిల్లాలో 38,377 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదు..

మరో 1,426 దరఖాస్తులు పెండింగ్

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పిస్తాం

కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నాగర్‌కర్నూల్, నవంబర్ 6 (సింగిడి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, గడువులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు పురోగతిని కలెక్టర్ వివరించారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు మొత్తం 38,377 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోగా, సుమారు 80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని తెలిపారు. మరో 1,426 దరఖాస్తులు పరిశీలనకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా ఓటరు నమోదు వివరాలు:

- నాగర్‌కర్నూల్: 12,539 మంది నమోదు, 310 దరఖాస్తులు పెండింగ్.
- అచ్చంపేట: 9,329 మంది నమోదు, 128 దరఖాస్తులు పెండింగ్.
- కొల్లాపూర్: 7,041 మంది నమోదు, 290 దరఖాస్తులు పెండింగ్.
- కల్వకుర్తి: 9,468 మంది నమోదు, 698 దరఖాస్తులు పెండింగ్.

దరఖాస్తుదారులు సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా,కల్వకుర్తి నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదు కోసం నకిలీ ధ్రువపత్రం సమర్పించినట్లు వచ్చిన ఫిర్యాదును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న 1,426 దరఖాస్తులను గడువులోగా పరిశీలించి అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని కలెక్టర్ వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు అర్చన, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎన్నికల డీటీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



రాజేంద్రనగర్, నవంబర్ 6 (సింగిడి): శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో హెచ్ఎండిఏ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. మండలంలోని పాలమకుల్, మేకల బండ తండా, పిల్లోనిగూడ, మదనపల్లి పాత తండాలలో సుమారు రూ. 2, 75 కోట్ల అంచనా వ్యయంతో గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు, తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజల సౌకర్యార్థం అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి తన్వీరాజు, గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు నాయకులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖకు 30 ఏళ్ల పాటు విశేష సేవలందించిన సుగుణమ్మ

పదవీ విరమణ సందర్భంగా ఘన సత్కారం.. ఆత్మీయ వీడ్కోలు

ఉద్యోగ విరమణ సహజం.. సేవలు చిరస్మరణీయం

ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 6 (సింగిడి): పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించిన ప్రతి ఉద్యోగి సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అన్నారు. 60 ఏళ్ల వయస్సు పూర్తిచేసుకుని నవంబర్ 5న పదవీ విరమణ పొందిన హోంగార్డు సుగుణమ్మను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని, విధి నిర్వహణలో అంకితభావంతో అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. సుగుణమ్మ 30 ఏళ్ల పాటు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు విశేష సేవలందించారని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పోలీసు శాఖ తరపున సుగుణమ్మకు, ఆమె కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐలు డానియెల్, సురేష్ నాయక్, సుగుణమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోకాపేటలో "నో బిన్ -- నో ట్రేడ్" తనిఖీలు... రూ. 5,000 జరిమానా

రాజేంద్రనగర్, నవంబర్ 6 (సింగిడి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్ కోకాపేట వార్డు నం. 125లో బుధవారం "నో బిన్ -- నో ట్రేడ్" కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో తడి, పొడి చెత్త కోసం వేర్వేరుగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయని పలు షాపులను గుర్తించారు.



నిబంధనలు పాటించని వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటూ మొత్తం రూ. 5,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ.. ప్రతీ వార్డులోనూ ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వ్యాపారస్తులందరూ తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా రెండు డస్ట్‌బిన్లను ఉంచుకోవాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు తప్పవని హెచ్చరించారు. నార్సింగి సర్కిల్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యాపార వర్గాలన్నీ స్వచ్ఛతా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన



చింతపల్లి, నవంబర్ 6 (సింగిడి): రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిషన్ ఆర్ ఆర్ ఆర్. ఆధ్వర్యంలో గ్రామ రోడ్ భద్రతా కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. పై అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక ఎస్సై ముత్యాల రామూర్తి మాట్లాడుతూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, గ్రామస్థాయి రోడ్ భద్రతా కమిటీల బాధ్యతలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.అనంతరం సమావేశానికి హాజరైన వారితో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.

నామినేటెడ్ విధానంపై రైతుల్లో అసంతృప్తి

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



కల్వకుర్తి, నవంబర్ 6 (సింగిడి): తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ విండో సహకార సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ఎంపిక విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నామినేటెడ్ విధానంపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. రైతులకు సంబంధించిన సహకార సంఘాల పదవులను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి, రైతుల ఓట్ల ద్వారా ఎన్నుకోవాల్సి ఉండగా, నామినేషన్ల ద్వారా పదవులు కేటాయించడం సరైన విధానం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల ఓట్లతో ఎన్నికలు నిర్వహిస్తే తమకు అనుకూల ఫలితాలు రావనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ విధానాన్ని అనుసరిస్తోందని ఆయన విమర్శించారు. సింగిల్ విండో సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం పనిచేసే కీలక వ్యవస్థలని, అలాంటి సంఘాల్లో నాయకత్వాన్ని ఎన్నుకునే హక్కు రైతులకే

జనరల్ NEWS

సింగిడి

ఎస్ఎల్‌బిసి సొరంగాన్ని పూర్తి చేయడమే తన జీవిత లక్ష్యం

మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ప్రతినిధి నవంబర్ 6 (సింగిడి): ఎస్ ఎల్ బి సి సొరంగమార్గం పూర్తయితే ఎంత కరువు వచ్చినా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని రైతులకు సాగునీరు అందించవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణస్వీకారానంతరం మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల పదవులు అత్యంత కీలకమైనవని, రైతులకు సంబంధించి ఈ పదవులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, రైతులకు సేవ చేసే అవకాశం వీటి ద్వారా లభిస్తుందని అన్నారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నల్గొండ మార్కెట్‌కు సంబంధించి రెండవ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తును ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్నాయని, ఇది గర్వకారణం అని అన్నారు. 2000 కోట్ల రూపాయలతో చేపట్టిన ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పనులు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోగా, ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులను తిరిగి చేపట్టామని, దురదృష్టవశాత్తు మధ్యలో మళ్లీ పనులు ఆగగా ఇటీవలే పనులు ప్రారంభించి చురుకుగా కొనసాగుతున్నాయని చెప్పారు. బ్రాహ్మణ వెల్లంలను కూడా తమ హయాంలోనే చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు 35000 ఎకరాలకు సాగునీరు అందించగా, లక్ష ఎకరాలకు తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ఎస్ఎల్బీసీ ద్వారా జిల్లా మొత్తం సస్యశ్యామలం చేయడానికి కంకణం కట్టుకొని పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులకు సేవ చేయడం అదృష్టంగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ఏఎంఆర్పి కాలువల లైనింగును 450 కోట్ల రూపాయలు తో చేపట్టడం జరిగిందని, ముశంపల్లి సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని, అలాగే రోడ్డు మంజూరు చేయించామని తెలిపారు. జిల్లాలో కాలువలు ,రిజర్వాయర్లు పూర్తయితే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అవుతాయని అన్నారు. తొలుత నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా వడ్డేపల్లి శ్రీరాములు గౌడ్ తో పాటు ,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, స్థానిక కార్పొరేటర్ యామ దయాకర్ కవిత, పలువురు కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతిధులు, మార్కెటింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఈవీఎంల గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



హన్మకొండ, నవంబర్ 6 (సింగిడి): హనుమకొండ సుబేదారి రెడ్ క్రాస్ సమీపంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) భద్రపరిచిన గోదాంను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోదాంకు వేసి ఉన్న సీళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం గోదాం వద్ద భద్రత, గోదాం పరిసరాల నిర్వహణ, సీసీటీవీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. అదేవిధంగా ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని భద్రతా సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

8న సబ్‌జూనియర్ బాలుర కబడ్డీ ఎంపికలు



ఆలేరు, నవంబర్ 6 (సింగిడి): యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఆదివారం సబ్‌జూనియర్ బాలుర జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు. ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఉదయం 9 గంటలకు ఎంపికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 60 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని, 2010 డిసెంబర్ 13న లేదా ఆ తర్వాత జన్మించి ఉండాలని సూచించారు. వయస్సు ధ్రువీకరణ కోసం ఎస్ఎస్-సీ మెమో లేదా జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 12, 13, 14 తేదీల్లో వికారాబాద్ జిల్లా యానపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు.

ఈవీఎం భద్రపరిచిన గోదాంలో పరిశీలన



నల్లగొండ ప్రతినిధి నవంబర్ 6 (సింగిడి): ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ వి ఎం) భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు . గోదాం వద్ద అప్రమత్తంగా కాపలా ఉండాలని, కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు నుండి గోదాం వరకు గార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్ కార్యాలయంలో కి రాత్రి సమయంలో ఎవరు ప్రవేశించకుండా ప్రధాన ద్వారాన్ని,గేటును మూషించాలని,అలాగే గోడౌన్ గేటును తాళం వేసి ఉంచాలని చెప్పారు. గోడౌన్ లోని సిసి టీవీని కలెక్టర్ తనిఖీ చేసి సి సి కెమరాలన్ని నిరంతరం పనిచేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని గార్డును ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గార్డు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు .

30వ రోజూ అన్నదాన మహోత్సవం

1,000 మంది అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



కోదాడ, నవంబర్ 6 (సింగిడి): తెలంగాణ శబరిమలగా ప్రసిద్ధిగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ 30వ రోజుకు చేరుకుంది. గురువారం సుమారు 1,000 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాదం స్వీకరించారు. దాతలుగా బుర్రా పుల్లారెడ్డి--సుధారాణి, బుర్రా ప్రమోద్ రెడ్డి దంపతులు, పసుమర్తి హరిప్రకాష్--ప్రత్యూష దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, కుక్కడపు గోపాలకృష్ణ తదితరులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి

- అక్రమాలకు తావివ్వొద్దు ఆర్డీవో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా.. వినతిపత్రం అందజేత
- రాష్ట్ర యువ నేత నల్లమోతు సిద్ధార్థ





మిర్యాలగూడ, నవంబర్ 6 (సింగిడి): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో రాజకీయ జోక్యానికి తావులేకుండా, నిజమైన అర్హులైన నిరుపేదలకే ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో ఎస్. రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కృషితో మిర్యాలగూడ మున్సిపాలిటీకి 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరయ్యాయని గుర్తుచేశారు. ఇందులో 40 ఇళ్లను భూనిర్వాసితులకు కేటాయించగా, మిగిలిన ఇళ్లకు దరఖాస్తులు స్వీకరించి, వార్డుల వారీగా సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని తెలిపారు. 194 ఇళ్లకు సంబంధించి ఎంపికైన వారికి అర్హత లేదనే కారణంతో పట్టాలు ఇవ్వలేదని, ప్రస్తుతం తిరిగి దరఖాస్తులు స్వీకరించకుండా, సమగ్ర సర్వే నిర్వహించకుండానే ఇళ్ల కేటాయింపులు చేపట్టడం అన్యాయమని విమర్శించారు. ఒక వార్డుకు చెందిన వారికి మరో వార్డులో, మున్సిపాలిటీ పరిధిలో నివాసం లేని మండలాల ప్రజలకు ఇళ్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 29వ వార్డుకు చెందిన వికలాంగుడు జానీ పాషాకు గతంలో లాటరీలో ఇల్లు కేటాయించినప్పటికీ, ప్రస్తుతం ఆయన పేరును తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. అలాగే భూములు, ఇళ్లు కోల్పోయిన గుమాస్తాల కాలనీ, గుబిలి కాలనీలకు ఇచ్చిన 40 ఇళ్ల హామీలో మిగిలిన ఏడుగురికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 194 ఇళ్లకు తిరిగి దరఖాస్తులు స్వీకరించి, మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సమగ్ర సర్వే నిర్వహించాలని, నిజమైన అర్హులను గుర్తించి వార్డుల వారీగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని ఆర్డీవోను కోరినట్లు తెలిపారు. నిరుపేదలకు న్యాయం జరిగే వరకు, ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు, రాజకీయ జోక్యాన్ని అడ్డుకునేందుకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండీ ఇలియాస్ ఖాన్, ఎండీ మగ్దుం పాషా, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండీ మాజీద్, పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వరరావు, దైద సత్యం, బంటు శ్రీనివాస్, పునాటి లక్ష్మీనారాయణ, పాలరపు సత్యనారాయణ, జీడీఆర్ జానీ, సాధినేని శ్రీనివాసరావు, సందేశి రజిని, అంజన్ రాజు, భూక్యరాంబాబు, పెండ్యాల పద్మ, కోదాటి రమా, గడ్డం దీపిక, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై మధుకర్‌ను ఘనంగా సన్మానించిన బీజేపీ నాయకులు



ములుగు ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): మంగపేట మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మధుకర్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు రావుల జానకిరావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన బాధ్యతల్లో ఎస్సై మధుకర్ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం గారి వీరన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మధుసూధన్ పటేల్, సీనియర్ నాయకులు రామటెంకి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శులు బొల్లికొండ సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, బడే జగన్మోహన్, కార్యదర్శి కాసార్ల మల్లారెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎంబడి నవీన్, బూత్ అధ్యక్షులు ఎల్లెబోయిన నరేష్, ములి భీమారావు, తోలేం శంకర్, సీహెచ్ భాస్కర్, ఒర్రె రామకృష్ణ, ఏ. మధు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన ఇనగాల



హన్మకొండ, నవంబర్ 6 (సింగిడి): జిల్లా టెన్నికైట్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా కారులను హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం ఆయన నివాసంలో అభినందించారు. తెలంగాణ టెన్నికాయిట్ 2026 అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్‌లో ఇటీవల నిర్వహించిన 10వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ పోటీలలో అద్భుత విజయం సాధించి జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్టేట్ టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్, హనుమకొండ జిల్లా సెక్రెటరీ అల్వాల రాజ్ కుమార్, ఉమ్మడి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి జహుర్ ల ఆధ్వర్యంలో ఈ క్రీడాకారులు ఇనగాల ఆశీస్సులు తీసుకున్నారు. ఈనెల 17 నుండి 21 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించబోయే నేషనల్ లెవెల్ టెన్నికాయిట్ పోటీలలో వీరంతా తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ అంతర్ జిల్లాల టోర్నమెంట్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైన బాలికల విభాగంలో పరకాల టీజీఎస్‌దబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన జి. నవ్య (5వ స్థానం), చిట్యాల టీజీఎస్‌దబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన బి. జ్యోతి (6వ స్థానం), ఎల్కతుర్తి టీజీఎస్‌దబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన పి. ప్రవీణ (7వ స్థానం) మరియు హసన్‌పర్తి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టి. అక్షయ (8వ స్థానం) నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో నర్సంపేట సైనిక్ స్కూల్ విద్యార్థి ఎమ్. యశ్వంత్ (1వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన డి. వంశీ కృష్ణ (2వ స్థానం), ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన డి. సాయినాథ్ (3వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన ఎ. పునీత్‌కుమార్ (4వ స్థానం), ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జి. ఆకాష్ (5వ స్థానం), జకారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జె. శ్రవణ్ (6వ స్థానం) మరియు ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన ఎ. సాంబశివరావు (7వ స్థానం) జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి క్రీడాకారుల మెరిట్ సర్టిఫికెట్లను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవడం హనుమకొండ జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ పోటీల్లో కూడా విజయం సాధించి మన ప్రాంత కీర్తిని మరింత ఎత్తుకు చాటాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరువు, పంట నష్టాలకు పరిహారం ఇవ్వాలి

10న సీపీఐ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు



పాలకవీడు, నవంబర్ 6 (సింగిడి): కరువు సహాయక చర్యలు చేపట్టి, తుఫాన్లతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఈనెల 10న సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాకు మద్దతు ప్రకటించారు. వరికి ఎకరాకు రూ. 30 వేలు, వాణిజ్య పంటలకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. ధర్నాలో వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



మిర్యాలగూడ నవంబర్ 6 (సింగిడి): పట్టణంలోని నల్లగొండ రోడ్డులో హనుమాన్ చౌరస్తా వద్ద నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ ప్రముఖులు, భక్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 27న యజ్ఞయాగాదులతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 28న సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర నిర్వహిస్తామని పేర్కొన్నారు. 29న ఉదయం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, నల్లమోతు సిద్ధార్థ, పొదిల శ్రీనివాస్, కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, బంటు శ్రీనివాస్, మెరుగు రోశయ్య, తిరుమలగిరి వజ్రం, మలగం రమేష్, మసం లింగారెడ్డి, రాయపాటి ఉమాశేఖర్, బంటు సైదులు, చిలుకూరి శ్యామ్, అల్లాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నలగొండ ప్రతినిధి నవంబర్ 6 (సింగిడి): ఎస్సై ,కానిస్టేబుల్ ఉద్యోగార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రావాలన్నదే తమ తపన అని తెలిపారు. గురువారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ప్రభుత్వం తరపున అన్ని అవకాశాలు కల్పిస్తామని, అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా తన వంతు సహకారం అందిస్తానని, ప్రత్యేకించి చదువుకునే విద్యార్థులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగం రాని వారు నిరుత్సాహపడకుండా మరోసారి ప్రయత్నించాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కృషి చేస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందని అన్నారు. తాను కూడా ప్రజాప్రతినిధిగా, ప్రత్యేకించి ఎమ్మెల్యే, మంత్రిగా కావాలన్న పట్టుదలతోనే విద్యార్థి దశ నుండి కృషి చేశానని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని, అనంతరం ఎంఎల్‌గా మంత్రిగా నల్గొండకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని అనేక విద్యాసంస్థలను, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకు రావడం జరిగిందని తెలిపారు.కాగా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవర్ , డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, పోలీసు అధికారులు, తదితరులు హాజరయ్యారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

డిసిసి అధ్యక్షుడు అయూబ్



వరంగల్, నవంబర్ 6 (సింగిడి): వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ గారు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల, డివిజన్ స్థాయిలో ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పిస్తూ, అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. పార్టీ శ్రేణులందరూ బాధ్యతగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు పొశాల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, దాడి శివ, ఇంద్ల రవికుమార్, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణాకర్, సయ్యద్ ఇంతియాజ్, మాడుగుల రాజ్ కుమార్, అశోక్, మహమ్మద్ జానీ, పసునూరి శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు, ఎల్గొండ ప్రవీణ్, గోదాసి చిన్న, కిన్నెర రవి, సన్నీ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

వృధాగా పోతున్న నీటి నల్లాల సీజ్



మహదేవపూర్ నవంబర్ 6 (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో వృధాగా పోతున్న నీటి నల్లాలను ముందస్తు జాగ్రత్త గా స్థానిక సర్పంచ్ హసీనాబాను సీజ్ చేయించారు. ఎన్నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని నీటి ని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. రాబోయే ఎండాకాలంలో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు.

తెలంగాణ విద్యుత్

ఉద్యోగులు, కార్మికులకు అభినందనలు

ఏపీ ఈపీడీసీఎల్ టి. సూర్యప్రకాష్



మిర్యాలగూడ నవంబర్ 6 (సింగిడి): తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సేవలు అభినందనీయమని ఏపీ ఈపీడీసీఎల్ ప్రకాష్ అన్నారు.ఏపీలో అర్నబ్ తుఫాన్ ధాటికి పలు డివిజన్లలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ముఖ్యంగా నర్సాపూర్ డివిజన్, మొగల్తూరు సెక్షన్ లో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ఎన్నో రోజుల నుండి గ్రామాలలో, పట్టణాలలో కరెంటు లేక ప్రజలు, విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ మేనేజ్మెంట్ తక్షణ సహాయాన్ని అందించింది. నల్గొండ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అమరారపు శ్రీనివాస్, మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ చారి, ఏఈలు వినోద్ కుమార్, రవీందర్ రెడ్డి, వీరభద్

జనరల్ NEWS సింగిడి

ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదు

ఉమా మహేశ్వర కాలనీ వాసులకు అండగా ఉంటాం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (సింగిడి): సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులలో హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఉమా మహేశ్వర కాలనీ పరిస్థితిపై వస్తున్న వుకార్లను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదని, అనవసరంగా కాలనీ వాసులు భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అందుబాటులో ఉండి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్నకవితా శ్రీశైలం యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు రియాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్మశానాలలో ఉచిత దహన సంస్కారాలు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్



మల్కాజిగిరి, నవంబర్ 6 (సింగిడి): ప్రభుత్వ స్మశాన వాటికలో ప్రతి పేద వ్యక్తికి గౌరవ ప్రదంగా దహన, ఖనన సంస్కారాలు చేపట్టాలని మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్ డిమాండ్ చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ కృష్ణారెడ్డి ని శ్రవణ్ మర్యాద పూర్వకంగా కలిసి లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. ప్రతి ప్రభుత్వ స్మశానం వద్ద ధరల పట్టిక పెట్టాలని, స్మశానం దగ్గర ఇచ్చేటువంటి దహన సర్టిఫికెట్ను సైతం ఆన్లైన్ మయం చేయాలని, నూతన టెక్నాలజీ ద్వారా ఖననాలను, దహనాలను మానిటర్ చేయాలని అన్నారు. ఎక్కడ కూడా తప్పుడు సర్టిఫికెట్లు జారీ కాకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని, వైకుంఠ ధామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయాలని కోరారు. మల్కాజిగిరి లో చెరువులను శుద్ధి చేయడానికి, మురికి నీటిని నివారించడానికి మరిన్ని విధులు కేటాయించాలని మరో వినతి పత్రాన్ని సమర్పించారు. స్పందించినటువంటి కమిషనర్ వినయ్ రెడ్డి గారు, ఈరోజు సమావేశంలో తప్పక దీనిపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభు గుప్తా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య 110 వ సమావేశం





సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 6 (సింగిడి): సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య 110 వ సమావేశం యోగేశ్వరి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డి.ఆర్.డి.ఓ యన్.ఉమా హారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. .మండల/జిల్లా సమాఖ్య సమావేశాలలో చర్చించే అంశాలపైన మాట్లాడుతూ లిపొదుపు మహిళా గా కాకుండా వ్యాపార వేత్తలు ఎదగాలని అదేవిధంగా పొదుపు సంఘాలు వ్యాపారం కేంద్రాలు గా కావాలి. మీ మహిళా సమాఖ్య రుణ వితరణ సంస్థ గా కాకుండా వ్యాపార రంగంలో కూడా రాణించాలని, ప్రతి మండల సమాఖ్య ఆదాయం వచ్చే కార్యక్రమాలు చేపట్టాలని కావలసిన శిక్షణలు,పెట్టుబడి సహకారం అందిస్తామని తెలిపారు. వచ్చే నెల సమావేశానికి ప్రతిపాదనలతో రావాలని సూచించారు. దీనికి డీపీఎం లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అన్ని మండల సమాఖ్యలలో మంజూరు అయినా భవనాలను త్వరగా పూర్తి చేసేవిధంగా వీ=ూ,వ్హీణూ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎలినో ప్రభావం ఉన్నందున వీబీజీ రామ్ జి పథకం ద్వారా ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు,అవకాశం ఉన్న వారు నీటి కుంటలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీపీఎం లు సెర్ప్ కార్యక్రమాల అమలు పైన అవగాహన కల్పించారు. అదనపు డిఆర్డిఒ ,అన్ని మండల (23/23) సమాఖ్యల అధ్యక్షులు,డీపీఎం లు పాల్గొన్నారు.

తెలంగాణ సాహితీ సౌరభం.. మహాకవి దాశరథి

తెలుగు భాషకు.. నిండుతనం కృష్ణమాచార్యులవ్యక్తిత్వం

జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య



జవహర్ నగర్, నవంబర్ 6 (సింగిడి): తెలంగాణ సాహితీ సౌరభం... తెలుగు భాషకు నిండుతనం దాశరథి కృష్ణమాచార్యులే అని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య పేర్కొన్నారు. మహాకవి దాశరథి వర్ధంతిని పురస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి మాజీ మేయర్ మేకల కావ్య అక్షర నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ మహాకవి ఉద్యమకారుడు స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బహు భాషావేత్త దాశరథి కృష్ణమాచార్యులు గారేనని తెలిపారు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అంటూ తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన బహుముఖ ప్రజ్ఞాశీలి అన్నారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి జైలు శిక్షను అనుభవించాడని తెలిపారు. తెలంగాణ విముక్తి తర్వాత విశాలాంధ్ర అవతరణకై తపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాలను రచనా పటిమను ఆలోచనలను యువత ఆచరించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

పారిశుద్ధ్యాన్ని పట్టించుకోండి.. సిబ్బందిని సరిచేయండి..

నెల రోజులుగా శుభ్రం చేయని కాలువలు, రోడ్లు

అవస్థలు పడుతున్న వార్డు ప్రజలు

కొంతమంది కౌన్సిలర్ అండతో మున్సిపల్ వర్కర్ల విధుల దుర్వినియోగం...?

నిమ్మకు నీరెత్తినట్లుగా మున్సిపల్ అధికారుల తీరు

మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టండి







నర్సంపేట, నవంబర్ 6 (సింగిడి): నర్సంపేట పట్టణంలో పారిశుధ్యం పడకేసింది 30వ వార్డులో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా లోపించింది , స్థానిక సమస్యలను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన. వార్డులోని సమస్యలపై అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాట్లు సమాచారం అధికారుల నిర్లక్ష్యంతో 30వ వార్డులో డ్రైనేజీ కాలువలు, రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని గత నెల రోజులుగా కాలువలను, రోడ్లను శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసనలు వెదజల్లడంతో స్థానిక ప్రజలు ఇబంధులు పడుతున్నారు. దీనివల్ల దోమలు ప్రబలి కాలనీవాసులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. రోడ్ల పక్కన పిచ్చిమొక్కలు పెరిగి, కాలువలు పూడుకుపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు ఈ విషయమై స్థానికులు మున్సిపల్ అధికారులను అడుగగా ఒక వార్డుకు ఒక మహిళను, ఒక పురుష కార్మికుడిని మాత్రమే కేటాయించామని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నట్టు సమాచారం. మున్సిపాలిటీలో కొంతమంది అధికార కౌన్సిలర్లను అడ్డం పెట్టుకొని, ఎలాంటి అనుభవం లేకపోయినా జవాన్ల బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి . శానిటేషన్ విభాగంలో ఒకరి స్థానంలో మరొకరు విధులకు వస్తు విధులు దుర్వినియోగం చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు మరికొంతమంది మున్సిపల్ కార్మికులు అయితే కేవలం సంతకాలు పెట్టడానికే పరిమితమై, కొందరు కౌన్సిలర్ల చుట్టూ తిరుగుతూ ఉచితంగా జీతాలు పొందుతున్నారనే విమర్శలు గుప్పిస్తున్నారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో నిజాయితీగా పనిచేసే మిగతా మున్సిపల్ కార్మికులపై పని భారం విపరీతంగా పెరుగుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ నూతన కమిషనర్ నరేష్ రెడ్డి వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి వార్డులో పేరుకుపోయిన మురుగును తొలగించి, పారిశుధ్యాన్ని మెరుగుపరస్తారా,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోకుంటారా చూడాలి మరి

సంగారెడ్డిలో ఎస్ సి, ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహాసభలు

- డిసెంబర్ 12, 13 తేదీల్లో నాలుగో రాష్ట్ర విద్యా మహాసభలు
- మహాసభల విజయవంతానికి కార్యాచరణ సిద్ధం చేయాలి:....
- రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్



సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 6 (సింగిడి): ఎస్ సి, ఎస్ టి ఉపాధ్యాయ సంఘం నాలుగో రాష్ట్ర విద్యా మహాసభలను సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించేందుకు సంఘం నాయకులు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం సంగారెడ్డిలోని సంఘం కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ మహాసభల నిర్వహణకు సంబంధించి నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాల్లో సంఘం కమిటీల ఏర్పాటు, జిల్లా కమిటీ పునర్నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డిసెంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర నాలుగో విద్యా మహాసభలను సంగారెడ్డిలో నిర్వహించే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో మహాసభల విజయవంతానికి సమష్టిగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ శుభాన్ సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్, జిల్లా గౌరవ అధ్యక్షులు వాడిత్య లక్ష్మణ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బిట్టు వసంత్ కుమార్, జిల్లా కోశాధికారి ధర్మ, మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిత్తారి దుర్గయ్య, మండల కార్యదర్శి రవీందర్, శ్రీనివాస్, నరేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 6 (సింగిడి): హుతాత్మ దివాస్ సందర్భంగా దధీచి మహర్షి త్యాగాన్ని, అయోధ్య రామజన్మభూమి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కొఠారి సోదరుల స్మృతిని గుర్తుచేసుకుంటూ విశ్వహిందూ పరిషత్ -- బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా, ఆధ్వర్యంలో కోమల్స్ జనని హాస్పిటల్లో రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత గౌరక్ష ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్ గారు , విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ్ సహప్రముఖ్ మెదక్ విభాగ్ వీఎచ్పీ కార్యదర్శి పొట్టి మల్లేశం గారు , విశ్వహిందూ పరిషద్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ గారు, విశ్వహిందూ పరిషద్ జిల్లా కార్యదర్శి జైరాం రెడ్డి గారు , విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి నగర అధ్యక్షులు గోలి యాదగిరి గారు, బజరంగ్ దళ్ సంగారెడ్డి జిల్లా సంయోజక్ భామిని లక్ష్మణ్ గారు, భాజపా రాష్ట్ర నాయకులు సంగారెడ్డి కౌన్సిలర్ కొండాపురం జగన్ గారితో పాటు సంగారెడ్డి ప్రకండ సంయోజ్ అఖిల్ రాజ్, కంది సహసంయోకజ్ జగదీశ్, శ్రీహరి బజరంగ్ దళ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణం లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 6 (సింగిడి): సంగారెడ్డి పట్టణంలోని 13, 34వ వార్డుల్లో చేపట్టనున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను టీజీఐఐసీ మాజీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని 13వ వార్డులో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 34వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్లు వీణా కిరణ్, అన్వర్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, అడ్డూ, మున్నా, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్డీ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి: తాడూరి రవీందర్

- కూలీకి రోజుకు రూ.800, ఏడాదికి 200 రోజుల పని కల్పించాలి
- రెండు పూటల ఫోటోల విధానాన్ని రద్దు చేయాలి



కొమురవెల్లి నవంబర్ 6 (సింగిడి): హైదరాబాద్లోని సీఆర్డీ కార్యాలయం ఎదుట శుక్రవారము జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం రాంసాగర్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన ఆయన.. మున్సిపాలిటీలు, పట్టణాల్లోనూ ఉపాధి పనులు కల్పించాలని, కూలీకి రోజుకు రూ. 800 ఇవ్వాలని, రెండు పూటల ఫోటోల విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

చక్రపాణి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, నవంబర్ 6 (సింగిడి): తన గురువు అఖిల భారత యాదవ మహాసభ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, శాసన మండలి మాజీ చైర్మన్ చక్రపాణి యాదవ్ చనిపోయినవిషయం తెలుసుకొని గురువారం పార్థివ దేహాన్ని బంజారాహిల్స్ లోని వారి స్వగృహానికి అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ చక్రపాణి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదవ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

వి బి జి రామ్ -జి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 6 (సింగిడి): మంచాల మండలం, రంగాపూర్ గ్రామంలో శ్రీ గౌరవ గ్రామ సర్పంచ్ లినేనావత్ బాలకృష్ణల ఆధ్వర్యంలో జలాల్ మియా పల్లె లో వి బి జి రామ్ -జి పథకం ద్వారా జలసిరి లో ఫారం ఫశీడ్, ఇంటింటికి తిరిగి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా పనికి ఎక్కువ మంది లేబర్ వచ్చే విధంగా ప్రజలను చైతన్య చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదగిరి, వార్డ్ మెంబర్ మణిత, పంచాయతీ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి మరియు కూలీలు పాల్గొనడం జరిగింది.

అక్రమ బోర్లు, నీటి దందా ట్యాంకర్లపై చర్యలు చేపట్టాలి సీసీఎస్ డిమాండ్



కాప్రా, నవంబర్ 6 (సింగిడి): కాప్రా, చర్లపల్లి చెరువుల భూగర్భం, పరిసరాలలో అక్రమంగా బోర్లు వేసి లక్షల లీటర్లను తోడేస్తూ ప్రతినిత్యం వందల ట్యాంకర్లను కమర్షియల్ గా అమ్మేస్తూ నీళ్లదందా చేస్తున్నారు. 5,6,7 ఆపైన హెచ్ పి విద్యుత్ మోటార్లతో కేవలం 10 నిమిషాల వ్యవధిలో 5,500 లీటర్ల ట్యాంకర్ ల ను (సంపులో నీళ్లు తోడి నట్లు) నింపేస్తున్నారంటే నీళ్ల దోపిడి ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కాప్రా తహసిల్ కు కూత వేటు దూరం, ఎల్లారెడ్డి గూడ ల నుంచి అక్రమ బోర్ల ద్వారా నీళ్లను ఫిల్లింగ్ చేసిన దాదాపు 100 పైనే ట్యాంకర్లు మండల రెవెన్యూ కార్యాలయం ఎదురునుంచి వెళుతూ కమర్షియల్ గా దందా చేస్తూ హోటళ్ళు, వాణిజ్య సముదాయాలలో పోస్తు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ బోర్ల ద్వారా లక్షల లీటర్ల భూగర్భ నీళ్లను తోడేస్తున్న సంఘటనపై చర్య తీసుకోవాలని కాలనీ కమిటీల సమాఖ్య (సీసీఎస్) ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

సూరారం అంబేద్కర్ భవన్లో నేడే టిడబ్ల్యూజేఎఫ్ నాలుగో మహాసభ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ పూర్తి స్థాయిలో ఏర్పాటు లక్ష్యం



కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (సింగిడి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాలుగో మహాసభను నవంబర్ 6వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ బీఎస్, ప్రధాన కార్యదర్శి గోవింద్ రావు తెలిపారు. ఇటీవల ఆదివారం నిర్వహించిన నియోజకవర్గ ఈసీ కమిటీ సమావేశంలో కుత్బుల్లాపూర్ కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించి తీర్మానం చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు సూరారం అంబేద్కర్ భవన్లో నియోజకవర్గ స్థాయి మహాసభ నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ తదితరులు పేర్కొన్నారు. ఈ మహాసభకు కమిటీ సభ్యులు, జర్నలిస్టు మిత్రులు, సంబంధిత ప్రతినిధులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొట్టాలగూడ బీరప్ప ఆలయంలో ప్రత్యేకపూజలు



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (సింగిడి): వికారాబాద్ నియోజకవర్గం, వికారాబాద్ మండలం కొట్టాలగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప స్వామి ఆలయంలో గురువారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డా. ఏ. చంద్రప్రియ పాల్గొన్నారు. ఆలయ సభ్యులు, గ్రామస్తులు చంద్రప్రియ గారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. గుడికి ఇచ్చిన మాట ప్రకారం ఆలయానికి మొత్తం పెయింటింగ్ వేయించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాల నిర్మాణ శైలీ పూర్తిగా మారిపోందని అన్నారు. గతంలో ఆర్థిక పరిపుష్టి లేకపోవడంతో గ్రామాల్లో ఆలయాలు నామమాత్రంగానే ఉండేవని అన్నారు. రానురాను ఆలయ నిర్మాణాల్లో కళాత్మకత, శిల్పకల నైపుణ్యంతో విరాజిల్లుతున్నాయని అన్నారు. ప్రతి మనిషిలో భక్తి ఇమిడి ఉంటేజీవితంలో ఏలాంటి ఇబ్బందులు రావని అన్నారు. సుఖమంటే మానసిక ప్రశాంతతని అన్నారు. మేడలు మిద్దెలు, ఆస్తైశ్వర్యాలు కాదని, అన్నారు. మానసిక ప్రశాంతత కేవలం అధ్యాత్మిక కార్యక్రమాలతోనే సాధ్యమని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఆలయం దూప దీపనైవేద్యంతో కలకలలాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మీపై ఎవరూ అత్యాచారం

చేయడం లేదు కదా..

జాన్వీ, రాధికా ఆప్టే కామెంట్స్‌పై టాలీవుడ్ హీరోయిన్ ఫైర్



'పెద్ది' సినిమాలో గ్లామర్ రోల్‌లో నటించడంపై జాన్వీ కపూర్ చేసిన కామెంట్స్‌తో పాటు, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధికా ఆప్టే కూడా బాలకృష్ణ సినిమాలో నటించడంపై విమర్శలు చేశారు. తెలుగు సినిమాపై ఈ ఇద్దరు హీరోయిన్స్ చేసిన వ్యాఖ్యల ప్రజెంట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలో రెజీనా కసాండ్రా నార్త్-సౌత్ విభజనపై తన అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 'కేసరి చాప్టర్ 2'లో అక్షయ్ కుమార్ భార్యగా కీలక పాత్ర పోషించినప్పటికీ, ధర్మ ప్రొడక్షన్స్ తనను సినిమా ప్రమోషన్లకు దూరంగా ఉంచిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ సంచలన ఆరోపణలు చేసింది. నేను నటించిన ధర్మ ప్రొడక్షన్స్ సినిమాకు చెందిన కరణ్ జోహార్.. ఆ సినిమాలో నాకు ప్రముఖ పాత్ర ఉన్నప్పటికీ నన్ను ప్రమోట్ చేయకూడ దని నిర్ణయించు కున్నారు. ఎలాంటి వివరణ లేకుండానే ప్రమోషన్ల నుంచి నా పేరును తొలగించారు. నేను కనిపించే పాటను విడుదల చేశా రు.. కానీ కనీసం నన్ను ట్యాగ్ కూడా చేయలేదు. నేను సౌత్ ఇండియన్ నటిని కావడం వల్ల నార్త్‌తో అలా చేశారా?'అంటూ ప్రశ్నించింది. అంతే కాకుండా.. మీపై ఎవరూ అత్యాచారం చేయడం లేదు కదా! ఒక ప్రాజెక్ట్ మీకు నచ్చకపోతే, దాని నుంచి తప్పుకుని, ఆ విషయాన్ని బయట పెట్టండి. అంతే తప్ప, సినిమా పూర్తయ్యాక దీని గురించి మాట్లాడటం, పైగా ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం సరికా దంటూ ఫైర్ అయింది. జాన్వీ, రాధిక ఇద్దరికీ ఆ సినిమా నుంచి సులభంగా తప్పుకునే అవకాశం ఉంది. నేనూ ఒక మహిళనే కాబట్టి మహిళల పక్షాన నిలబడటం నాకు సులభమే, కానీ ఈ విషయంలో నేను వారిని సమర్థించలేను. అసౌకర్యంగా అనిపించే పరిస్థితుల్లో నటించి, సినిమా విడుదలయ్యాక దాని గురించి ఫిర్యాదు చేయడం ఏమాత్రం సమంజసం కాదు అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచింది.

ట్రైసన్ నాయుడు ఫస్ట్ సింగిల్ అప్డేట్..



దీపావళి సంబరాలు ముందుగానే మొదలయ్యాయి అంటూ పోస్ట్
యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ట్రైసన్ నాయుడు' నుంచి అదిరిపోయే మ్యూజికల్ అప్‌డేట్ వచ్చేసింది. చాలా రోజులుగా ఈ సినిమా నుంచి కొత్త అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్రబృందం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు మూవీకి సంబంధించిన మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేస్తూ ఫస్ట్ సింగిల్ 'మదరాసి రబ్బరు బొమ్మ' పాటను నవంబర్ 6న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ పాటను పక్కా మాస్ ఫోక్ స్టైల్‌లో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి 'భీమ్లా నాయక్' ఫేమ్ సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు.

G.O.A.T

థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల

థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసిన హీరో దుల్కర్ సల్మాన్

జబర్దస్త్ ఫేమ్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం G.O.A.T (గోట్). దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ సమర్పణలో ఈ చిత్రం నవంబరు 12న థియేట్రికల్ విడుదల కానుంది. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు మంచి స్పందన వస్తుండగా.. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ తన సోషల్ మీడియా వేదికగా విడుదల చేసి.. చిత్ర టీమ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ.. 'సుడిగాలి సుధీర్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన చిత్రమిది. ఆయన క్రేజ్‌కు తగ్గ కథను ఎన్నుకుని ఈ సినిమా నిర్మించాను. ఆయన పాత్ర నేటి యువత కనెక్ట్ అవుతుంది. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుంది. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం

సినిమా సింగిడి Cinma Singidi
శనివారం
7-11-2026

ఘనంగా సాయి దుర్గా తేజ్ నిశ్చితార్థం..

సందడి చేసిన మెగా ఫ్యామిలీ టాలీవుడ్ నటుడు సాయి దుర్గా తేజ్ ల నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ లోని హిల్టన్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్ లో కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల సమక్షంలో కోలాహలంగా జరిగింది. ఎటువంటి ఆర్భాటం లేకుండా కేవలం ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు, అత్యంత దగ్గరి బంధువుల మధ్య ఈ శుభకార్యం సాగింది. సాయి దుర్గా తేజ్ తల్లిదండ్రులు డాక్టర్ శివప్రసాద్, విజయదుర్గలతో పాటు సోదరుడు వైష్ణవ్ తేజ్ ఈ వేడుకను జరిపించారు. వేడుకకు విచ్చేసిన ఆహూతులందరూ కొత్త జంటను ఆశీర్వదించారు. వారి భవిష్యత్తు జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.



ఒకే వేదికపై కొణిదెల, అల్లు కుటుంబాలు

ఈ వేడుక కొణిదెల, అల్లు కుటుంబాలను ఒకే చోటకు చేర్చింది. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్నేహారెడ్డి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు అల్లు అరవింద్-నిర్మల, నాగబాబు-పద్మజ, వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠి దంపతులతో పాటు వాయువ్ తేజ్, నిహారిక కొణిదెల, అల్లు బాబీ-నీల షా, అల్లు శిరీష్-నాయనిక రెడ్డి, అకీరా నందన్, ఆద్యలు హాజరై సందడి చేశారు. కుటుంబ సభ్యులందరూ కలిసి నూతన దంపతులకు తమ ప్రేమపూర్వక శుభాకాంక్షలు అందించారు.

డిసెంబర్ 10న వివాహం

ఈ జంట వివాహ వేడుక డిసెంబర్ 10న హైదరాబాద్‌లోనే అత్యంత వైభవంగా జరగనుంది.

క్యూట్ లుక్స్‌తో దివ్యభారతి

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737